

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 334 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 31, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# మొంథా తుఫాను ముంచేసింది



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్







చెరువులు తెగాయి కాలనీలు మునిగాయి

ప్రాణ భయంతో ప్రజలు సహాయక చర్యల్లో అధికారులు

స్పష్టంగా కుట్టొచ్చిన రాజకీయ నిర్లక్ష్యం

అండర్ గ్రౌండ్ డ్రైనేజీని మూసివేసారని అపనిందలు

మొంథా తుఫాన్ తో ఎక్కువ శాతం నష్టపోయింది హన్మకొండ జిల్లా

వర్షపాతం తీవ్రత...భూకబ్జాల మోత

వరంగల్లో హైడ్రా ఉంటే బాగుండునని ప్రజలు వేడుకుంటున్నారు

ప్రభుత్వాలు మారుతున్న భూకబ్జాలు మారడం లేదు

ఆస్తి నష్టం ప్రాణ నష్టం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి

సహాయక చర్యల్లో ఉత్తముడు అనిపించుకున్న సిపి సంప్రీత్ సింగ్ ఐపిఎస్ : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

తెలంగాణ రాష్ట్రంలో మొంథా తుఫాను వర్ష ప్రభావం పలు జిల్లాలను అతలాకుతలం చేసిందని డాక్టర్ బరిగెల శివ ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కురిసిన వర్షం పలు జిల్లాల్లోని ప్రధాన ప్రాంతాలను పూర్తిగా ముంచివేసి విధ్వంసాన్ని సృష్టించిందని వర్షాపాత సూచనలను ముందస్తుగా పసిగట్టిన ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో విఫలమైందని విమర్శించారు. హైదరాబాదులోని పలు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగినప్పటికీ రక్షణ చర్యలు సహాయక చర్యలు అందుబాటులోనికి వచ్చి ప్రజల ప్రాణానికి ఏమాత్రం నష్టం

- మిగతా 2లో..

## రాయపర్తి ఎంపీడీవో నిర్వాకం అధికారుల అహంకారం



రాయపర్తి ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలి

ఎంపీడీవో కార్యాలయ నిధులపై విచారణ చేపట్టాలి

కార్యదర్శులరా ఖబర్దార్ మహిళను వేధిస్తే ఊరుకునేది లేదు

సమాధానం చెప్పాల్సిన ఎంపీడీవో కార్యదర్శి కలుపుతున్నాడు

ఎంపీడీవో అధికార బలుపు ఎంతకైనా దిగజారుతుంది

బాధిత మహిళకు అండగా ఉంటాం జై భీమ్ చైర్మెన్ డాక్టర్ బరిగెల శివ

7

## హుస్నాబాద్ నియోజకవర్గంలో మొంథా తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలు, రోడ్లు, కల్వర్టులు

వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన

భారీ వరదల్లో గల్లంతు అయిన జంట గాలింపుకు రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం

రేపు హుస్నాబాద్ మీదుగా ముఖ్యమంత్రి ఏరియాలో సర్వే

వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది జాతీయ విపత్తు గా ప్రకటించి రాష్ట్రానికి కేంద్రం సహకరించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

2





## రూ. 111 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

1.28 ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు పార్కుకు కబ్జాల నుంచి విముక్తి

## ఓయూ డిగ్రీ పరీక్షల తేదీల ఖరారు

4

## నేడు సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే

జాతీయ విపత్తుగా కేంద్రం ప్రకటించి ఆదుకోవాలి

వరంగల్, హన్మకొండ, హుస్నాబాద్,తుఫాన్ ముంపు ప్రాంతాల్లో వరద నష్టం, పంట నష్టం అంచన నీవేదిక సిద్ధం చెయ్యండి

వరద ముప్పులో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందించాలి

వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలి



జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మొంథా తుపాను వల్ల ఉత్పన్నమైన పరిస్థితులను గమనంలోకి తీసుకుని ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. మొంథా తుపాను (సైక్లోన్) ప్రభావిత జిల్లాల్లో తీసుకున్న జాగ్రత్తలు, తీసుకోవలసిన చర్యలు, తక్షణం చేపట్టాల్సిన కార్యాచరణ, సహాయక చర్యలపై

- మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# మొంథా తుఫాను ముంచేసింది

మొదటి పేజీ తరువాయి

జరగలేదన్నారు.రాష్ట్ర మొత్తంలో అత్యధికంగా నష్టపోయిన జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాని అందులో హన్మకొండ జిల్లా పూర్తిగా విధ్వంసమైందని బాధ వ్యక్తం చేశారు.ఎడతెరిపి కురిసిన వర్షంతో ప్రధాన రహదారులు నీటిమట్టంతో నిండిపోయి రవాణా సౌకర్యాలకు పూర్తి అంతరాయాలు కల్పించినప్పటికీ హన్మకొండ జిల్లాలోని మడికొండ చెరువు గండిపడి సోమిడి చెరువును తాకగా సోమిడి చెరువు గండిపడి వడ్డేపల్లి చెరువును తాగి వడ్డేపల్లి చెరువు గండిపడగా అమరావతి నగర్ వివేక్ నగర్ తులసి బార్ సరస్వతి నగర్ సమ్మయ్య నగర్ అశోక్ నగర్ ప్రాంతంలోని అన్ని కాలనీలు బీభత్సమైన నీటి వరదతో గొలుసు చెరువులు గల మూడు చెరువుల్లో నీరు ఏరులై పారినట్లుగా కాలనీలన్నీ పూర్తిగా ముంచి వేయడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో పలు కాలనీలోని వాసులందరూ పెద్ద పెద్ద భవనాల పైన తలదాల్చుకొని నానా ఇబ్బందులు పడ్డారన్నారు.మడికొండ చెరువుకు గండి పడే ప్రమాదం ఉందని గత సంవత్సర కాలంగా సాంకేతిక నిపుణులు మొత్తుకుంటున్నప్పటికీ మొద్దువారిని నాయకులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో నేడు ఇంతటి విధ్వంసం సంభవించిందన్నారు.దానికి తోడు హన్మకొండ సమ్మయ్య నగర్ వివేక్ నగర్ అమరావతి నగర్ తులసి బార్ ప్రాంతం నుండి నయీంనగర్ ప్రాంతంలో నెలకొల్పబడిన లోతట్టు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయబడి ప్రజలకు రక్షణ కల్పిస్తున్న సందర్భంలో కాంట్రాక్టర్కు రావలసిన డబ్బులు చెల్లించలేదని దానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రధాన గేట్లను మూసివేసినట్లుగా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.లోతట్టు ప్రాంతం గుండా డ్రైనేజీలోకి వెళ్ళవలసిన వర్షపు నీరు గేట్ల మూసివేతతో ఒక్కసారిగా ఎదురు తిరిగిపోవడంతో పాటు రోడ్ల మార్గం గుండా కాలనీల వైపు ప్రవహించి కాలనీలను ఇండ్లమట్టంతో ముంచివేసి భయంకరమైన నష్టాన్ని చేకూర్చిందన్నారు.హన్మకొండ జిల్లా హంటర్ రోడ్డు ప్రాంతంలో అన్ని కాలనీలు పూర్తిగా మునిగిపోయాయని బాధ వ్యక్తం చేశారు వరంగల్ జిల్లాలో ప్రధాన ప్రాంతాలన్నీ నీట ముడగడంతో పాటు సహాయక చర్యలు అందక ప్రజలు ఇప్పటికే అరిగోసంపడుతున్నారన్నారు.ఇలాంటి భయంకరమైన విపత్తు కాలం ఇంతకుముందు ఎప్పుడూ జరగకపోగా ఇంతటి ప్రధాన సమస్య సృష్టించబడడానికి కారణం మాత్రం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మూసివేయడమేనని ప్రజలు భావిస్తున్నారన్నారు. వరంగల్ జిల్లాలో భూకబ్జాలు విపరీతంగా పెట్రేగిపోతుండడం వాటిని అడ్డుకట్ట వేయలేని ప్రభుత్వ అధికార యంత్రాంగాలు ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ప్రధాన నగరాల్లోని అన్ని ప్రాంతాల్లో విచ్చలవిడి భూకబ్జాలు రెచ్చగొట్టబడుతున్నాయని వాటిని నియంత్రించడంలో పోలీస్ రెవెన్యూ ప్రభుత్వ యంత్రాంగాలు తీవ్రంగా విఫలమైనాయని చివరకు పోలీసు వ్యవస్థ కూడా భూకబ్జాలకు పెద్దగా సహకరిస్తున్నట్లు ప్రజల్లో పెద్ద ఎత్తున విమర్శలు కలవన్నారు.బుధవారం జరిగిన పెను ప్రమాదాలను వరంగల్ జిల్లా వ్యాప్తంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఉదయం నుండే అన్ని కాలనీలను సందర్శిస్తూ హన్మకొండ ఏసీపీ నరసింహారావుతో కలిసి సహాయక చర్యలు చేపట్టిన విధానం అద్భుతమైనదని అభినందించనీయదైనది అన్నారు.ఒక్క పోలీస్ ఆఫీసర్ జనగామ కు సంబంధించిన రెస్క్యూ టీమ్స్ ని హన్మకొండ కు సంబంధించిన రిస్క్యూటీవ్స్ ని పిలిపించుకొని దగ్గరుండి సహాయక చర్యలు చేపడుతూ 24 గంటలుగా రాత్రి అనక పగలనకా వర్షం అనకా రెస్క్యూటీమ్స్ కు సూచనలు చేస్తూ ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడిన విధానం కొనియాడదగినదన్నారు.రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఇలా వచ్చి ఇలా వెళ్లారు తప్ప సహాయక చర్యలు చేపట్టింది ఎక్కడా లేదన్నారు.రాత్రి వేళల్లో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పలు ప్రాంతాల్లోని ప్రజలకు డ్రోన్స్ కెమెరాస్ ద్వారా ఆహార పదార్థాలు నీటి సరఫరాలు అందించి సహాయపడగలిగారన్నారు.జనగాం నుండి వచ్చిన రిస్క్యూటీమ్స్ మాత్రం ఎక్కడ లేని సేవలు చేశారని వాళ్ల బృందాన్ని ప్రత్యేకించి అభినందించాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా తుఫాను ప్రభావం సృష్టించిన విధ్వంసాలకు ప్రాణ నష్టం ఆస్తి నష్టం ఇండ్లకుల్చివేతలు జరిగి తీవ్రంగా నష్టపోయిన సాధారణ ప్రజలను తెల్ల రేషన్ కార్డుతో రేషన్ సరుకులు పొందుకుంటున్న కుటుంబాలను గుర్తించి స్థానికులు స్థానికేతరులు కాకుండా పలు కాలనీలలో కిరాయి కుంటున్న కుటుంబాలను కూడా కలిపి ఆదుకొని ఆస్తి నష్టం జరిగిన కుటుంబానికి 5 లక్షల చొప్పున ప్రాణనష్టం జరిగిన కుటుంబానికి 20 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించి ప్రజలను ఆదుకొని తీరాలన్నారు.సామాన్య కుటుంబాలలో ఇండ్ల ఉపరితలం పైకి వచ్చిన నీటితో అనేక ఇండ్లలో ఆస్తులు మొత్తం ధ్వంసం అయిపోయినాయని వాటి వల్ల ప్రజల జీవన విధానం పూర్తిగా నశించిపోయే ఆస్కారం ఉందన్నారు.వీటన్నిటికి బదులు ఇంతటి నష్టం జరిగినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఇంచుమించు రెండు సంవత్సరాలు గడుస్తున్నా హైడ్రా లాంటి సంస్థను తెలంగాణ రాష్ట్ర రెండవ రాజధానిగా చెప్పుకుంటున్న ఉమ్మడి వరంగల్ కు తీసుకు రాకపోవడం కేవలం ప్రజాప్రతినిధులు నాయకులు ప్రతిపక్షాలు అందరూ ఏకమై ఐక్యంగా దంచుకుంటున్న భూకబ్జాలే కారణమని లక్షల మంది ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేటి ముమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా ప్రజలను ఆదుకోవడానికి కావలసిన ప్రభుత్వ నిధులను మంజూరు చేయడంతో పాటు హైడ్రా లాంటి సంస్థను వరంగల్లో పక్క ఏర్పాటు చేసి పెట్టాలని అలా అయితేనే ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రతికి ఉంటుందని లేదంటే ఇలాంటి తుఫానులతో జిల్లా మొత్తం కొట్టుకపోయే ఆస్కారం పుష్కలంగా ఉందన్నారు.వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ను చూసి ప్రజాప్రతినిధులు ఇకనైనా సహాయక చర్యల్లో నిమగ్నమై పాల్గొని ప్రజారక్షణకు ప్రజల ప్రాణ రక్షణకు ప్రజల ఆస్తుల రక్షణకు రక్షకులుగా నిలవాలని తద్వారా మాత్రమే ప్రజాప్రతినిధులకు ప్రజలపై అభిమానం ఉందని తెలుస్తుందన్నారు.చెరువులు గండిపడడానికి ప్రధాన కారణమేమిటో వాటిని గమనిస్తూ వాటిపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టి నిర్లక్ష్యానికి కారకులైన అధికారులను కఠినంగా శిక్షించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.వరంగల్ హన్మకొండ జిల్లా కలెక్టర్లు వరంగల్ మున్సిపల్ కమిషనర్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ తో పాటు అన్ని ప్రాంతాలను సందర్శిస్తూ అద్భుతమైన సహాయక చర్యలు చేపడుతున్నారని అభినందించారు.రాజకీయ నాయకులు చేయాల్సిన సేవలను పోలీస్ అధికారి రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారి చేయడం అధికార గొప్పతనంగా భావించాలన్నారు.వరంగల్ రాజకీయంలో వణుకు పుట్టబోతుంది హైడ్రా వడ్రగా మారి భూకబ్జాల భరతం పట్టబోతుందంటూ ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాల కన్నా ప్రాంతాల రక్షణ కన్నా భూకబ్జాలు పెద్ద గొప్పిని కాదని గమనించి సీఎం రేవంత్ రెడ్డి నేటి పర్యటనలో వరంగల్ కు వడ్రాను తీసుకొచ్చే విధంగా ప్రకటించాలని వరంగల్ జిల్లా ప్రజలపై ప్రాంతంపై తనప్రేమను కనపర్చాలని పేర్కొన్నారు.

## నేడు సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి గారు మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో తీసుకోవలసిన చర్యలపై ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచనలిచ్చారు. అధికారుల సెలవులను రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి ప్రతి 24 గంటల పరిస్థితిపై రోజువారిగా కలెక్టర్లకు నివేదికలు అందించాలని చెప్పారు.నివేదికలు అందించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం సేకరణలో పౌర సరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు పరిస్థితులను వివరిస్తూ అవసరమైన సూచనలు చేయాలన్నారు. వరి కోతల కాలంలో తుపాను కారణంగా అనుకోని ఉపద్రవం రైతుల్లో తీవ్ర ఆవేదన మిగుల్చుతుందని, ఇలాంటి సందర్భాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిస్థితులకు అనుగుణంగా ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాళ్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని, పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా ఒక మానిటరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా ఇంచార్జీ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు. సహాయక చర్యలను ఎలాంటి లోటు లేకుండా, ఎక్కడా ప్రాణ నష్టం జరక్కుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ట్రాఫిక్‌ను మళ్లించాలని, ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరక్కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా చెరువులు, వాగులు, మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లోలెవల్ కల్వర్టుల వద్ద పరిస్థితిపై స్థానికులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సీఎం చెప్పారు.

## రూ. 111 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

**1.28 ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు పార్కుకు కబ్జాల నుంచి విముక్తి**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**




రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్, బాలాపూర్ మండలాల్లో 976 గజాల పార్కుతో పాటు 1.28 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా గురువారం కాపాడింది. వీటి విలువ రూ. 111 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. మైలార్‌దేవుపల్లి విలేజ్‌లోని శాస్త్రీపురం కాలనీలో 976 గజాల పార్కు స్థలం చుట్టూ గతంలో మున్సిపల్ అధికారులు ఫెన్సింగ్ వేసింది. తప్పుడు డాక్యుమెంట్లతో కొంతమంది పార్కు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని అక్కడి నివాసితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా చర్యలు తీసుకుంది. 1996లో వేసిన హుడా లే ఔట్‌లో పార్కుస్థలం కబ్జా అయ్యిందని ఫిర్యాదు చేయగా.. వెంటనే స్పందించి ఆ స్థలాన్ని హైడ్రా కాపాడిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బాలాపూర్ మండలం జిల్లెలుగూడ విలేజ్‌లో సర్వే నంబరు 76లోని 1.28 ఎకరాల ప్రభుత్వ భూమిలో కూడా ఆక్రమణలను హైడ్రా గురువారం తొలగించింది. కొంతమంది ఫేక్ పట్టాలు సృష్టించి ప్లాట్లుగా విక్రయించడంతో పాటు.. ఆక్రమణలకు పాల్పడుతున్నారంటూ హైడ్రాకు ఫిర్యాదు అందగానే ఈ చర్యలు తీసుకుంది. పార్కుతో పాటు.. ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు.

## ముంబైలో 20మంది పిల్లల నిర్బంధం

**విడిపించే క్రమంలో పోలీస్ కాల్పుల్లో వ్యక్తి మృతి**

**ముంబై,అక్టోబర్ 30(జై భీమ్ న్యూస్):**

ఒక వ్యక్తి సుమారు 20 మంది పిల్లలను స్టూడియోలో నిర్బంధించాడు. తన డిమాండ్ల కోసం కొందరితో మాట్లాడాలంటూ వీడియో రిలీజ్ చేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందారు. చివరకు పోలీస్ కాల్పుల్లో ఆ వ్యక్తి మరణించాడు. ముంబైలో ఈ సంఘటన జరిగింది. పోవై ప్రాంతంలోని ఆర్‌ఏ స్టూడియోలో యాక్టింగ్ క్లాసులు జరుగుతుంటాయి. రోహిత్ ఆర్య అనే వ్యక్తి ఆ స్టూడియోలో పని చేస్తున్నాడు. అతడికి యూట్యూబ్ ఛానెల్ కూడా ఉన్నది. గత నాలుగు రోజులుగా రోహిత్ ఆడిషన్లు నిర్వహిస్తున్నాడు. దీంతో గురువారం ఉదయం సుమారు వంద మంది పిల్లలు ఆడిషన్ల కోసం ఆ స్టూడియోకు వచ్చారు. అయితే 80 మంది పిల్లలను అతడు బయటకు వెళ్లనిచ్చాడు. సుమారు 20 మంది పిల్లలను స్టూడియో లోపల ఉంచి నిర్బంధించాడు. దీంతో తమను కాపాడాలంటూ వారు హాహాకారాలు చేశారు. మరోవైపు రోహిత్ ఆర్య ఆ తర్వాత ఒక వీడియో క్లిప్ విడుదల చేశాడు. కొంత మంది వ్యక్తులతో మాట్లాడటం కోసమే పిల్లలను బందీలుగా ఉంచినట్లు తెలిపాడు. తనకు పెద్దగా ఆర్థిక డిమాండ్లు లేవని చెప్పాడు. తన డిమాండ్లు నైతికమైనవని అన్నాడు. పోలీసులు, అధికారులు దూకుడుగా వ్యవహరించవద్దని, తనను రెచ్చగొట్టవద్దని హెచ్చరించాడు. తన డిమాండ్లు నెరవేర్చకపోతే ఆ ప్రాంగణానికి నిప్పు పెడతానని, తనతో పాటు పిల్లలకు హాని జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. కాగా, పిల్లల కిడ్నాప్, నిర్బంధం గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పెద్ద సంఖ్యలో ఆ స్టూడియో ముందు గుమిగూడారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. పిల్లలను కిడ్నాప్ చేసి నిర్బంధించిన రోహిత్ ఆర్యతో మాట్లాడారు. మరోవైపు పిల్లలందరినీ రక్షించి వారి కుటుంబాలకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడ్ని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అతడు ఎందుకు ఇలా చేశాడు అన్నది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ వ్యక్తి మానసికంగా అస్థిరంగా ఉన్నట్లు వెల్లడించారు. అయితే పోలీస్ కాల్పుల్లో గాయపడిన అతడ్ని హాస్పిటల్‌కు తరలించగా మరణించాడు. ఈ సంఘటన ముంబైలో కలకలం రేపింది.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో మొంథా తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలు, రోడ్లు, కల్వర్టులు

**వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన**

**భారీ వరదల్లో గల్లంతు అయిన జంట గాలింపుకు**

**రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం**

**రేపు హుస్నాబాద్ మీదుగా ముఖ్యమంత్రి ఏరియాలో సర్వే**

**వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది జాతీయ విపత్తు గా ప్రకటించి రాష్ట్రానికి కేంద్రం సహకరించాలి : మంత్రి పొన్నం ప్రభాకర్**

**జై భీమ్ న్యూస్ (హుస్నాబాద్)**

మొంథా తుఫాన్ హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రళయం సృష్టించింది.. వేలాది ఎకరాల్లో పంట నష్టం చేసింది.భారీ వరదకు మార్కెట్ లలో ధాన్యం కొట్టుకుపోయింది. కిలోమీటర్ల మేర రోడ్డు ధ్వంసం అయింది. కల్వర్టులు పూర్తిగా కూలిపోయాయి. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా రైతు కంట కన్నీరు కనిపిస్తుంది. ప్రతి చెరువు భీకరంగా అలుగులు పొంగుతున్నాయి. ఇక గ్రామానికి మరో గ్రామానికి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ హుటాహుటిన నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. అక్కన్నపేట మండలం మోత్కులపల్లె వాగు దాటుతుండగా బైక్ పై వెళ్తున్న ఇద్దరు భార్యాభర్తలు ప్రణయ్, కల్పన లు గల్లంతైన ప్రాంతాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.గల్లంతు అయి 24 గంటలు దాటిన ఇంత వరకు దొరకకపోవడంతో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేసేలా చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ తో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్ నిరంతరం అక్కడే ఉండి సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఫైర్ ఫైటర్స్ ,గజ ఈతగాళ్ల తో గాలించిన ప్రయోజనం లేకపోవడంతో ఈరాత్రి ఎస్డిఆరెఫ్ బృందాలు ఘటన స్థలానికి చేరుకున్నాయనీ పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో రేపు ఉదయం నుండి సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేసి గల్లంతు అయిన ఆచూకీ వేదికెల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు .గల్లంతు అయిన ప్రణయ్, కల్పనల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతుండటంతో మంత్రి పొన్నం ప్రభాకర్ వారిని ఓదార్చారు.ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.రైతులకు బాధితులకు తానున్నంటూ దైర్యం కల్పించారు. బస్వాపూర్ పోరెడ్డిపల్లి లో వరద ఉధృతికి తెగిన రోడ్డు పరిశీలించారు. గత ఆరు దశాబ్దాలుగా ఇంతలా బీభత్సమైన వరద చూడలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్వాపూర్ అక్కెనపల్లి మధ్య మోయ తుమ్మెద వాగును పరిశీలించారు. తెగిన రోడ్లను ,కూలిన బ్రిడ్జి లు , కల్వర్టులను పునః నిర్మిస్తామని హామీ ఇచ్చారు.హుస్నాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం భారీ వరదకు కొట్టుకుపోవడంతో ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మహిళా రైతు వీరవ్వ కు చెందిన ధాన్యం పూర్తిగా వరదల్లో తుడుచుకుపెట్టుకుపోవడంతో కన్నీటి పర్యంతము అయ్యారు. మహిళా రైతు వీరవ్వ కు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు అందించారు.ఇంకా మార్కెట్ లో ఉన్న తడిసిన ధాన్యాన్ని రైతులకు ఇబ్బందులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో సీతారాంపూర్ చౌరస్తా వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఇందుర్తి లో లెవెల్ బ్రిడ్జి మునిగిపోవడంతో త్వరలోనే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. సైదాపూర్ మండల కేంద్రంలో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది దానిని కొనుగోలు చేయాలని ఆదేశించారు. భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి కల్వర్టు వద్ద అప్పని నాగేంద్రం వరద ఉధృతికి కొట్టుకుపోయి మృతి చెందిన ప్రాంతాన్ని పరిశీలించారు. లో వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.గట్ల నర్సింగాపూర్ వద్ద తెగిన కల్వర్టు ను పరిశీలించారు.రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విపత్తు తుఫాన్ ప్రభావం వల్ల వచ్చిందని హుస్నాబాద్ లో జరిగిన నష్టం ఊహించని విధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో విడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి హుస్నాబాద్ విపత్తు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేపు హుస్నాబాద్, హనుమకొండ , వరంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేయనున్నారు. మరోవైపు దీనిని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ఈ విపత్తు ను ఎదుర్కొని రైతులకు ప్రజలకు అండగా ఉందామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## వరదప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కందుల పర్యటన

**నష్టం వివరాలు తెలుసుకున్న మంత్రి**

**భీమవరం,అక్టోబర్30(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ పలుమార్లు పర్యటనలు చేసి, దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తరపునుండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు సైతం అధికారులతో సమన్వయం చేసుకొని, తుఫాను ప్రభావాన్ని ఎదుర్కోవాలని పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశర చేశారు. ప్రాథమిక అంచనాలో సుమారు 98 హెక్టార్ల అరటి తోటలు, 1800 హెక్టార్ల వరి పంట నేలకొరిగినట్లుఉద్యాన అధికారులు తెలిపారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. ఉండ్రాజవరం, దమ్మెన్ను, పసలపూడి, కేసావరం, మోర్త, కాల్దారి తదితర గ్రామాలలో నివాసయోగ్యం కాని గృహాలలో నివసిస్తున్న 50 కుటుంబాలు, 170 మందికి, పునరావాసం కల్పించామన్నారు. వారికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సత్యవాడ, తదితర గ్రామాలలో మూడు రోజులపాటు మాంసం విక్రయాలు నిలిపి వేయాలని గ్రామంలో అవగాహన కల్పించినట్లు కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. తుఫాను ప్రభావాన్ని తట్టుకొని,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా, మండల విద్యుత్ శాఖ, కరెంటు తీగలపై చెట్టుకొమ్మలు పడకుండా నరికివేత, విద్యుత్ స్తంభాల మార్పిడి వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎలక్ట్రికల్ అధికారులు చెప్పారు. అప్పటివరకు వస్తూ, పోతూ ఉన్న విద్యుత్ సరఫరా భారీ గాలులతో సరఫరా నిలిచిపోయింది. ప్రజలకు నెట్ సంబంధం తెగిపోయింది, ఇన్వెర్టర్లు మూగబోయాయి, అంధకారంలో, దోమల తో ప్రజలు ఇక్కట్లు పడాల్సి వచ్చింది. ఏది ఏమైనా మండలంలో తుఫాను ప్రభావం విద్యుత్ సరఫరా పై అధికంగా పడిందని చెప్పుకోవాలి. కార్తీకమాసంలో నిర్వహించుకునే పిక్ నిక్ లు, వన సమారాధనలు తుఫాను ప్రభావంతో ఆ ఊసు లేకుండా పోయింది. సెలవులు రద్దుచేసి, పాఠశాలలో యధావిధిగా గురువారం కొనసాగాయి. అధికారులు, కూటమి పార్టీల నాయకులు నిర్వహించిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ముఖ్యంగా ఉండ్రాజవరం మండలంలో అధికారులు, నాయకులు చేపట్టిన ముందస్తు చర్యలు తనకు సంతృప్తినిచ్చాయన్నారు.



# ఆరోగ్య మహిళా క్లినిక్‌ను సందర్శించిన పి.ఓ.ఎం.సి.హెచ్ డాక్టర్ మంజుల

**హన్మకొండ జిల్లా (గోపాల్పూరం)అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా పరిధిలోని గోపాల్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్ కార్యక్రమాన్ని పి.ఓ.ఎం.సి.హెచ్ (ప్రోగ్రాం ఆఫీసర్ మ్యాటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్) డాక్టర్ మంజుల మేడం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజుల మేడం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు అందిస్తున్న వైద్య సేవలను, రికార్డుల నిర్వహణను, వైద్య సిబ్బంది పనితీరును, క్లినిక్ వాతావరణాన్ని సమీక్షించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యమని, ప్రతి గ్రామంలో మహిళలకు ఈ సేవలు అందేలా వైద్య సిబ్బంది చురుకుగా వ్యవహరించాలని సూచించారు. డాక్టర్ మంజుల మాట్లాడుతూ ు మహిళలు కుటుంబానికి వెన్నెముకలువంటివారు. వారి ఆరోగ్యం బాగుంటే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే ప్రభుత్వం ప్రత్యేకంగా ఆరోగ్య మహిళా క్లినిక్ కార్యక్రమాన్ని ప్రారంభించింది, అని తెలిపారు. ఈ క్లినిక్ ద్వారా మహిళలకు ఎనిమిది రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు... దయాగ్నస్టిక్స్ మహిళల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు అవసరమైన పరీక్షలు, ముఖం, వక్షోజం, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ %–% క్యాన్సర్‌లను ప్రారంభ దశలో గుర్తించి చికిత్స అందించడం, మైక్రోన్యూట్రియెంట్ లోపాల నిర్వహణ %–% ఐరన్, కాల్షియం వంటి పోషక లోపాలను గుర్తించి చికిత్స చేయడం, పీసీవోఎస్ (పిసిఓఎస్), రుతుక్రమ సమస్యలు, వంధ్యత్వం, ఫ్యామిలీ ప్లానింగ్ %–% యువతులు మరియు మహిళలకు సమగ్ర మార్గదర్శకత్వం, మెనోపాజ్ (రుతు విరామం) నిర్వహణ %–% వయోజన మహిళల్లో హార్మోనల్ మార్పుల కారణంగా వచ్చే సమస్యలకు సహాయం, మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు (యూటీఐ), పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్ (పీఐడీ) %–% మహిళల్లో సాధారణంగా ఎదురయ్యే ఇన్‌ఫెక్షన్లకు సమర్థమైన చికిత్స, లైంగిక వ్యాధుల (ఎస్టిఐ) నిర్వహణ %–% రహస్యంగా, సురక్షితంగా చికిత్స అందించడం, బరువు నియంత్రణ (వెయిట్ మేనేజ్మెంట్) %–% స్థూలకాయం లేదా అల్పబరువు సమస్యలకు మార్గదర్శకత్వం, సలహాలు. ఆమె మహిళలు ఈ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచిస్తూ, మహిళల ఆరోగ్య రక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఈ క్లినిక్‌లు నిజమైన ఆరోగ్య అవగాహన కేంద్రాలుగా మారాలి అని చెప్పారు. డాక్టర్ మంజుల మేడం వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి మహిళకు అందుబాటులో, నాణ్యతతో కూడిన సేవలు అందేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల ఆరోగ్య సమస్యలను గుర్తించి సమయానికి చికిత్స చేయడం ద్వారా పెద్ద సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భనలో వైద్యాధికారి డాక్టర్ విజేందర్ రెడ్డి, డాక్టర్ సాహితి, స్టాఫ్ నర్స్ పద్మ, జమున్నీ సాబేగం, హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం ు మహిళలలో తీరని వైద్య అవసరాలను తీర్చడం, వారి ఆరోగ్య అవగాహనను పెంపొందించడం, ప్రతి మహిళ సురక్షితంగా ఆరోగ్యంగా ఉండేలా చేయడం.




# చెకుముకి సైన్స్ సంబరాలు-2025 వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**హన్మకొండ, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించి సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడంలో చెకుముకి సైన్స్ సంబరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి తెలిపారు. గురువారం హనుమకొండలో ఆమె చేతుల మీదుగా చెకుముకి సైన్స్ సంబరాలు%–%2025 వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే ఈ సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే కాకుండా, శాస్త్రంపై ఆసక్తి కలిగించడంలో ఎంతో దోహదం చేస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తే ఈ కార్యక్రమం మరింత విజయవంతం అవుతుంది అని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం మాట్లాడుతూ, చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21న, జిల్లాస్థాయిలో నవంబర్ 28న నిర్వహించనున్నాం. విద్యార్థులు తమ శాస్త్రీయ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ వేదిక దోహదం చేస్తుంది," అని తెలిపారు. రాష్ట్ర చెకుముకి ఇన్‌చార్జి, నిట్ విశ్రాంత ఆచార్యులు కె. లక్షారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశీలన శక్తి, తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే ఈ సంబరాల ప్రధాన లక్ష్యం. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగదలచిన విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయి, అని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రామంచ బిక్షపతి, ఆర్థిక కార్యదర్శి పరికిపండ్ల వేణు, ఉమామహేశ్వరరావు, వకుళాభరణం శ్రీనివాస్, బోయినపల్లి మహేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే అత్యంత ప్రాధాన్యం

**ముంపు ప్రాంతాలను పరిశీలించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**వరంగల్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక కాలనీలు నీట మునిగాయి. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించడానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం పలు ముంపు ప్రాంతాలను సందర్శించారు. కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గృహనిర్బంధమైన కుటుంబాల వివరాలను సంబంధిత అధికారుల నుంచి సేకరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్, రెవిన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు భయపడవద్దు. ఎలాంటి ప్రమాదం లేదా ఇబ్బంది కలిగినా వెంటనే పోలీసులకు లేదా కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలి. మేము నిరంతరం ప్రజల భద్రత కోసం పనిచేస్తున్నాము, అని తెలిపారు. పోలీస్ బృందాలు, విపత్తు నిర్వహణ సిబ్బంది తక్షణమే స్పందించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భనలో సీనియర్ పోలీసు అధికారులు, స్థానిక రెవిన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హసన్ పర్తి వరద ముప్పు నుంచి విద్యార్థులను రక్షించిన పోలీసులతో కలిసి కార్పొరేటర్ శివకుమార్, రెవెన్యూ అధికారులు

**హసన్పర్తి, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)**



హసన్ పర్తి మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు నీటమునిగాయి. ముఖ్యంగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజ్ మరియు ఎం.జె.పి స్కూల్ ప్రాంగణాల వద్ద అకస్మాత్తుగా వరద ప్రవాహం పెరగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. కాలేజ్ ప్రాంగణంలో నీరు వేగంగా చేరడంతో విద్యార్థులు తరగతి గదులలో ఇరుక్కుపోయిన పరిస్థితి నెలకొంది. ఈ సమాచారం తెలిసిన వెంటనే 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ఎమ్మార్వో చల్లా ప్రసాద్, సీఐ చేరాలు, ఎస్సై దేవేందర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అధికారులు, సిబ్బంది కలిసి రక్షణ చర్యలను అత్యవసరంగా ప్రారంభించారు. కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ విద్యార్థుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుని, ప్రత్యేక ట్రాక్టర్, రక్షణ బృందాలను ఏర్పాటు చేయించారు. నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులను ఒక్కొక్కరిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆయన మాట్లాడుతూ ు విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రాణ భద్రత మా మొదటి కర్తవ్యం. ఇలాంటి విపత్కర సమయాల్లో ప్రజలందరూ ధైర్యంగా ఉండాలి. వర్షాలు తగ్గే వరకు విద్యార్థులను సురక్షిత ప్రదేశాల్లో ఉంచి అవసరమైన సదుపాయాలు కల్పించాం," అని తెలిపారు. ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు మాట్లాడుతూ ముంపు ప్రాంతాల్లో పోలీసు బృందాలు నిత్యం పర్యటిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100 ద్వారా సమాచారం అందించాలి. మేము తక్షణ చర్య తీసుకుంటాం అని పేర్కొన్నారు. తహసీల్దార్ చల్లా ప్రసాద్ కూడా స్థానిక రెవిన్యూ సిబ్బందిని సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది నీటి మట్టం తగ్గించేందుకు డ్రెయినేజ్ సదుపాయాలను పునరుద్ధరించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ రక్షణ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవకులు (ఆర్ఎస్ఎస్), పోలీస్ సిబ్బంది, రెవిన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక యువకులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులను సురక్షితంగా తరలించిన ఈ చర్యను తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు ప్రశంసించారు. హసన్ పర్తిలో ప్రజల భద్రత కోసం పోలీసులు, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎటువంటి ప్రమాదం సంభవించకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోంది.

# ముంపు ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండాలి

**డీఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య**





**హన్మకొండ, అక్టోబర్ 30 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ ఏ. అప్పయ్య ముంపు ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గురువారం ఆయన లష్కర్ సింగారం, పోచమ్మకుంట, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, వర్షాల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బందితో మాట్లాడి, అవసరమైన సూచనలు అందజేశారు. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ %–% ముంపు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన చికిత్స అందించాలి. వర్షాలు తగ్గిన తర్వాత కూడా ఆయా ప్రాంతాలను సందర్శించి వైద్య సేవలు, ఆహారం మరియు త్రాగునీటి పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అన్నారు. అలాగే ఆయన అనంతరం జిల్లా వైద్యాధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసవ సమయం దగ్గరగా ఉన్న గర్భిణీ స్త్రీల జాబితాను సిద్ధంగా ఉంచుకోవాలని, ఆశా మరియు ఏఎన్ఎంలు వారితో నిరంతరం కాంటాక్ట్‌లో ఉండాలని సూచించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని హాస్టళ్లను సందర్శించి, విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, కార్పొరేషన్, పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రజలకు సేవలు అందించాలన్నారు. అత్యవసర పరిస్థితులలో 108 అంబులెన్స్ సేవలు, గర్భిణీ స్త్రీలు మరియు పిల్లల కోసం 102 వాహన సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, త్రాగునీటిని మరిగించి మాత్రమే వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డీఎంహెచ్ఓ అప్పయ్య తెలిపారు. ప్రస్తుత వర్షాల పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య రక్షణ అత్యంత ముఖ్యం. ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు నిత్యం పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు.

# అలంకార్ జంక్షన్ వద్ద నీటి వరద

**రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**హనుమకొండ,అక్టోబర్ 30(జై భీమ్ న్యూస్):**

హనుమకొండ నగరాన్ని వరద ముంచెత్తింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. బుధవారం రోజంతా కురిసిన వర్షానికి రోడ్ల నీళ్లు వరదలా ప్రవహించాయి. హనుమకొండలోని అలంకార్ బ్రిడ్జి, కేయూ బైపాస్ రోడ్ పెద్దమ్మగడ్డ సమీపంలో ఉన్న బ్రిడ్జి వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అటువైపు రాకపోకలను నిలిపివేశారు. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పలేదు. హనుమకొండ చౌరస్తా మీదుగా వరంగల్‌కు వెళ్లకుండా అంతరాయం ఏర్పడింది. అలంకార్ జంక్షన్, ములుగురోడ్, అజరా హాస్పిటల్‌కు వెళ్లేందుకు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వరద ఉద్రిక్తత ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రయాణికులు తెలియక అటువైపు రావడంతో ఎటువెళ్లాలో తెలియక అయోమయానికి గురయ్యారు. యాదవ్‌నగర్ మూలమలుపు వద్ద ట్రాఫిక్ స్తంభించిపోయింది. 4వ డివిజన్‌లోని జ్యోతిబసు నగర్‌కాలనీ, పెద్దమ్మగడ్డ కాలనీలు, అలంకార్ జంక్షన్‌లోని పలు కాలనీలు నీటమునిగాయి. పోలీసులు, ÷ర్‌సిబ్బరది, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. వరంగల్‌కు కాపువాడ మీదుగా వాహనాలను తరలించారు.

# మరో 2వేలు తగ్గిన పసిడి ధరలు

**హైదరాబాద్,అక్టోబర్30(జై భీమ్ న్యూస్) :**

బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. దీపావళి సమయంలో రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర, ప్రస్తుతం తగ్గుముఖం పడుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాల వల్ల పసిడితో పాటు వెండి ధరలు కూడా తగ్గుతున్నాయి. గత రెండు వారాల్లో పసిడి భారీగా తగ్గింది. ఈ క్రమంలో బంగారం ధర గురువారం కూడా భారీగా పడిపోయింది. దాదాపు రూ.2 వేలు తగ్గింది. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా బంగారం ధరలు పతనమవుతున్నాయి. భారత్‌లో నిన్న 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం రూ.1,22,400 ఉంది. ఇవాళ రూ.1,910 మేర తగ్గి రూ.1,20,490 చేరింది. దీంతో పసిడి ప్రియులు కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు.

జై భీమ్ POWER OF PEOPLE

# మోత్తా తుపాన్ వల్ల నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలి





**సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

**హన్మకొండ జిల్లా, ఎల్కతుర్తి, అక్టోబర్ 30 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో కురిసిన వర్షాలు, మోత్తా తుపాన్ ప్రభావం కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పేర్కొన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ, వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, కంది, చిరుధాన్య పంటలు పూర్తిగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో ఊట్కూరి ప్రభాకర్ కు చెందిన కోళ్ల ఫామ్‌లోకి వరదనీరు ప్రవహించి, దాదాపు మూడు లక్షల రూపాయల విలువ చేసే కోడి పిల్లలు చనిపోయాయని తెలిపారు. అదే గ్రామంలోని పెండ్యాల సాంబయ్య, కుమ్మరి కోటి, వరి సా రమేష్, కుడితాడి చిరంజీవి, మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్, పోలేని శ్రీనివాసరావు తదితర రైతులు భారీ పంటనష్టాన్ని చవిచూశారని వివరించారు. వలభాపూర్, సూరారం, భావుపేట్, ధామెర, చింతలపల్లి గ్రామాల్లో కోసిన ధాన్యం పొలాల్లోనే నీటమునిగిపోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన తెలిపారు. గోపాల్పూర్ గ్రామానికి చెందిన పెండ్యాల నాగరాజు మూడు ఎద్దులు తాళ్లవాగులో కొట్టుకుపోయాయని, బావుపేట్ గ్రామానికి చెందిన పోలాటి సంపత్‌రావు 150 వరి బస్తాలు కొట్టుకుపోయాయని తెలిపారు. కర్రె బిక్షపతి మాట్లాడుతూ %-% మోత్తా తుపాన్ ప్రభావం రాష్ట్రాన్ని నిండుగా ముంచేసింది. ఇది కేవలం వర్ష విపత్తు కాదు, జాతీయ విపత్తు స్థాయిలో ఉన్న ప్రకృతి ప్రహారం. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ తుపానును జాతీయ విపత్తుగా ప్రకటించి, రైతులకు తక్షణ ఆర్థిక సాయం, ఇన్‌పుట్ సబ్సిడీ, రుణ మాఫీ, విత్తనాలు, ఎరువుల సహాయం అందించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వుట్కూరి రాములు, దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్, సిపిఐ గ్రామ కార్యదర్శి సూర మొగిలి, సహాయ కార్యదర్శులు జూపాక రవీందర్, కర్రె రాజు, రైతులు కోదాటి రాజేశ్వరరావు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. కర్రె బిక్షపతి చివరగా ప్రభుత్వాన్ని ఉద్దేశించి %-% చేతికొచ్చిన పంటలు నీటమునిగి రైతు జీవితాలను చీకటిలోకి నెట్టేశాయి. ప్రభుత్వం మాటలు కాదు, తక్షణ చర్యలు తీసుకొని రైతు కుటుంబాలకు అండగా నిలవాలి అని పిలుపునిచ్చారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంది, అధైర్య పడవద్దు





**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ**

**వరద ముంపు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించిన మంత్రి**

**డ్రోన్ ద్వారా ఆహార పంపిణీ పరిశీలన**

**జిల్లాలో నాలుగు మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందన్న కలెక్టర్**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని అధైర్య పడవద్దని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

మేంథా తుఫాను ప్రభావం తో కురిసిన భారీ వర్షానికి జల మయమైన ఎన్.ఎన్ నగర్, బి.ఆర్ నగర్ ప్రాంతాల్లో మంత్రి లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తో కలిసి క్షేత్ర వరద ప్రాంతాలను సందర్శించి, బాధితులకు ధైర్యం కలిగించారు.ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా భారీ వర్షాలు కురిసాయని, వృద్ధులు ఆపరేషన్ మొదటి అంతస్తులో సుమారు 400 మంది వరకు ఉన్నారని, ఎస్.డి.ఆర్.ఎఫ్.,డి.ఆర్.ఎఫ్ ల ద్వారా సహాయక చర్యలు చేపడుతున్నామని అన్నారు.గత 5 సం.ల నుండి ముంపు పరిస్థితి తలెత్తుతున్నదని, నగర పరిధి లో లోతట్టు ప్రాంతాలు ఉండడం, కొన్ని ప్రాంతాలు కబ్జాకు గురి అవ్వడం, సరైన వెడల్పుతో నాలాలు ఉండకపోవడం ఇందుకు కారణమని ఇకముందు ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. వర్షాల వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, వారి ఆదేశం మేరకు ముందుకు వెళతామని మంత్రి తెలిపారు. వరద ప్రభావం దృష్ట్యా గత రాత్రి నుండి జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి మన వద్ద అందుబాటు లో ఉన్న డి.ఆర్.ఎఫ్ బృందాలకు తోడు ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలను కూడా పిలిపించడం జరిగిందని ఆయా డివిజన్ లకు చెందిన కార్పొరేటర్లు కూడా రాత్రి నుండి వారి డివిజన్ లలో అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని కాలనీ లలోని వరద ప్రాంతాల్లో చిక్కున్న వారిని పడవల సహాయం తో సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆవాసం అందిస్తున్నామని అన్నారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని వరద వల్ల నిరాశ్రయులైన వారికి తాత్కాలికం గా వరంగల్.ప్రాంతం లో 9 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు సుమారు 700 మందిని తరలించినట్లు, వరద నీటి నుండి బయటకు వచ్చే పరిస్థితి లేని వారికి డ్రోన్ ల ద్వారా ఆహారం అందింస్తున్నట్లు తెలిపారు. ప్రతి సారి వరద ప్రభావానికి గురయ్యే ప్రాంతాల వాసులకు ఇందిరమ్మ ఇళ్లను అందించి ఆ ప్రాంతాలను ఖాళీ చేయించేలా చూస్తామని, ప్రస్తుత పరిస్థితి నేపథ్యం లో రెండు రోజులు సెలవులు ప్రకటించామని, ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ముఖ్యమంత్రి తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ఉందని వరంగల్ లో వరద పరిస్థితులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని పునరావస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు పౌష్టికాహారం మంచినీటితో పాటు దుప్పట్లను కూడా అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధికి లో సగటున 25 సెం.మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందని పర్వతగిరి కల్లెడ ప్రాంతాలలో 37 సెం.మీ వర్షపాతం నమోదైందని నెక్కొండలో 33 సెం.మీ వర్షం కురిసిందని పర్వతగిరి, నెక్కొండ,వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో అత్యధికం గా వర్షం కురిసిందని, పర్వత గిరి లో కొన్ని చెరువుకు లకు గండ్లు పడ్డాయని విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పడ్డాయని, ఎన్ పి డి సి ఎల్ నుండి సిఎండి పర్యవేక్షించి తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాయపర్తి మండలం లో కట్ట తెగడం వల్ల సుమారు 50 ఇండ్లు ప్రభావితం అయ్యాయని, పంట పొలాల్లోకి నీరు చేరడం జరిగిందని వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. వర్షం నిలిచిపోయినప్పటికి నగరం లో కొన్ని కాలనీ లు ఇంకా నీటి లోనే ఉన్నాయని ముంపు ను అరికట్టగలిగితే రాబోయే 12 నుండి 16 గం.లలో నీరు పూర్తి గా వెళ్ళిపోయే అవకాశం ఉంటుందని ఎస్.ఆర్ నగర్ లో వృద్ధుడు ఒంటరి గా నివసిస్తున్న వృద్ధుడు వృద్ధాప్య కారణం తో మృతి చెందినట్లు తెలిసిందని, సమగ్ర సమాచారం అందాల్సి ఉందని తెలిపారు. వరంగల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఏలాంటి ప్రాణ నష్టం జరుగలేదని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్ పల్లం పద్మ రవి, డిఎఓ అనురాధ, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్. సాంబశివరావు, సంబంధిత శాఖల అధికారులు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ డిగ్రీ పరీక్షల తేదీల ఖరారు

**హైదరాబాద్,అక్టోబర్ 30(జై భీమ్ న్యూస్):**

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్‌డబ్ల్యూ, బీఎస్సీ, బీబీఏ, బీబీఏ అనాలిటిక్స్, బీబీఏ ఫ్యాషన్ మేనేజ్‌మెంట్, బీబీఏ ఫ్యాషన్ డిజైన్ మేనేజ్‌మెంట్, బీబీఏ రిటైల్ మేనేజ్‌మెంట్ తదితర కోర్సుల మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 12వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ లిలిలి.నీబపజీనితిజీ.జీఞ.తినిలో చూసుకోవచ్చని సూచించారు.

## వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

**తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించిన కలెక్టర్**






**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

భారీ వర్షం కారణంగా వరద ఉధృతి పెరగడంతో నగరంలోని పలు కాలనీలు జలమయం కాగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలను గురించి విధుల్లో ఉన్న అధికారులతో ఆయా కాలనీల పరిస్థితులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద తీవ్రత అధికంగా ఉన్న కాలనీల్లో తాజా స్థితిగతులను అడిగి తెలుసుకుని రెవెన్యూ, పోలీస్, ఎస్డి.ఆర్.ఎఫ్, ఎన్డి.ఆర్.ఎఫ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ డిఆర్ఎఫ్ బృందాలు అందిస్తున్న సహాయక చర్యలను పరిశీలించారు. గోపాలపూర్ ఊర చెరువు తో పాటు ప్రగతి నగర్, వివేక్ నగర్, అమరావతి నగర్, 100 ఫీట్ల రోడ్డు, సమ్మయ్య నగర్ ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోని కాలనీలు వరద నీటిలో చిక్కుకోగా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి తక్షణ సహాయక చర్యలకు ఆదేశించారు. అక్కడనుండి హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ ప్రాంతంలో నివసిస్తున్న ఒక కుటుంబం వరదలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారం రావడంతో కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆ ప్రదేశానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని సహాయక చర్యల్లో పాల్గొంటున్న డి.ఆర్.ఎఫ్ సిబ్బంది సహాయంతో బోటులో బయటకు తీసుకువచ్చి పునరావాస కేంద్రానికి ఆ కుటుంబాన్ని తరలించారు. సీ.ఎస్.ఆర్ గార్డెన్ సమీపంలో వరద ముంపు తీవ్రంగా ఉండడంతో అక్కడ ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలకు చెందిన 470 మంది విద్యార్థినులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా డి.ఆర్.ఎఫ్ సిబ్బంది లైఫ్ బోట్ల ద్వారా హాస్టల్ నుండి బయటకు తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా హసన్పర్తి లోని డిగ్రీ కళాశాలకు, సుబ్బయ్య పల్లి లోని కళాశాలకు, మడికొండలోని బాలికల కళాశాలకు తరలించారు. విద్యార్థినులను అధికారులు, సహాయక బృందాలు సురక్షితంగా తరలిస్తుండగా కలెక్టర్ అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. హనుమకొండలోని అలంకార్ జంక్షన్ తో పాటు కాపు వాడలో వరద ముంపు గురైన కాలనీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరద ముంపు గురైన కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. వరద నీటి వల్ల ముంపునకు గురైన ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు వరద ప్రభావ పరిస్థితులపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావు సింగ్, సూపరింటెండెంట్ జగత్ సింగ్, కిరణ్ కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్వో డాక్టర్. రాజారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్యాం కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేఎంసీ హనుమకొండలో స్క్రాప్ వస్తువుల విక్రయానికి టెండర్ నోటిఫికేషన్



**హన్మకొండ, అక్టోబర్ 30 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ) హనుమకొండలోని వివిధ విభాగాలలో ఉన్న పాత స్ట్రాప్, పాత చెక్క, ఫర్నిచర్, పాత పరికరాలు మరియు స్క్రాప్ వస్తువులను విక్రయించేందుకు కాలేజీ యాజమాన్యం టెండర్ ప్రక్రియను ప్రారంభించింది. ఈ మేరకు ప్రిన్సిపాల్ కార్యాలయం నుండి ప్రకటన విడుదలైంది. టెండర్ దరఖాస్తు ధర రూ.2,000గా నిర్ణయించగా, ఈ మొత్తాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. దరఖాస్తులు 2025 నవంబర్ 6 నుండి నవంబర్ 17 వరకు ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి. టెండర్ సమర్పణకు చివరి తేదీ నవంబర్ 19 సాయంత్రం 4.00 గంటల వరకు కాగా, టెండర్లు నవంబర్ 21 ఉదయం 11.00 గంటలకు ప్రిన్సిపాల్ కార్యాలయంలో తెరవబడతాయి. ఈ టెండర్‌లో పాల్గొనదలచిన వారు రూ.10,000 మొత్తాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎండి)గా సమర్పించాల్సి ఉంటుంది. ప్రిన్సిపాల్ ప్రకటనలో తెలిపిన ప్రకారం, ఈ స్క్రాప్ వస్తువుల విక్రయం పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరుగుతుందని తెలిపారు.

## కేఎంసీ హనుమకొండలో స్క్రాప్ వస్తువుల విక్రయానికి టెండర్ నోటిఫికేషన్




**హన్మకొండ, అక్టోబర్ 30 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ) హనుమకొండలోని వివిధ విభాగాలలో ఉన్న పాత స్ట్రాప్, పాత చెక్క, ఫర్నిచర్, పాత పరికరాలు మరియు స్క్రాప్ వస్తువులను విక్రయించేందుకు కాలేజీ యాజమాన్యం టెండర్ ప్రక్రియను ప్రారంభించింది. ఈ మేరకు ప్రిన్సిపాల్ కార్యాలయం నుండి ప్రకటన విడుదలైంది. టెండర్ దరఖాస్తు ధర రూ.2,000గా నిర్ణయించగా, ఈ మొత్తాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. దరఖాస్తులు 2025 నవంబర్ 6 నుండి నవంబర్ 17 వరకు ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి. టెండర్ సమర్పణకు చివరి తేదీ నవంబర్ 19 సాయంత్రం 4.00 గంటల వరకు కాగా, టెండర్లు నవంబర్ 21 ఉదయం 11.00 గంటలకు ప్రిన్సిపాల్ కార్యాలయంలో తెరవబడతాయి. ఈ టెండర్‌లో పాల్గొనదలచిన వారు రూ.10,000 మొత్తాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎండి)గా సమర్పించాల్సి ఉంటుంది. ప్రిన్సిపాల్ ప్రకటనలో తెలిపిన ప్రకారం, ఈ స్క్రాప్ వస్తువుల విక్రయం పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరుగుతుందని తెలిపారు.

## భీమారం శ్యామల చెరువులో మత్తడి ప్రవాహం

**నాయకుల ఏకతాటితో ప్రజలకు ఉపశమనం**
**నాలా వెడల్పుతో నీటమునిగిన ప్రాంతాలకు ఊరట...**



**భీమారం, అక్టోబర్ 30 (జై భీమ్ న్యూస్)**



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భీమారం శ్యామల చెరువు బొడ్రాయి మత్తడి వద్ద నదిలా నీరు ప్రవహిస్తోంది. అనేక కాలనీలు నీట మునిగిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఒకే తాటిపైకి వచ్చి ఎప్పటి నుంచో సమస్యగా ఉన్న నాలాను మున్సిపల్ జేసీబీ సహాయంతో వెడల్పు చేయించారు. దీంతో నీటి నిల్వలు తగ్గి, పరిసర ప్రాంత ప్రజలకు తాత్కాలిక ఉపశమనం లభించింది. ఈ నాలా వెడల్పు పనిలో ప్రహరీ గోడ కూల్చివేతకు ఇంటి యజమాని బూర సురేందర్ గౌడ్ సహకరించడం వలన పని వేగంగా పూర్తయిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు, గ్రామ నాయకులు కలిసి సమస్య పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు అడ్డునూరి యాదగిరి మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ఉండేందుకు నాలా పైన ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజితవేంకటేశ్వర్లు, సంగాల విక్టరీబాబు, 55వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అటికం రవీందర్, గుంజె సాయికుమార్, భీమారం బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాయకంటి సురేష్, నాతి సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం, ఆకుల కుమార్, రాయకంటి సుధాకర్, బూర శరత్, బీజేపీ నాయకులు పప్పుల రమేష్, నాతి రమేష్, వల్లల శ్రీధర్, జక్కుల విజయకుమార్, తోట రమేష్, దేశిని భరత్, పల్లపు రవికుమార్, కొండేటి హరీష్ తదితరులు పాల్గొన్నారు. నీటమునిగిన ప్రాంత ప్రజలు సహకరించిన ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ కోసమే అజార్‌కు మంత్రి పదవి

**ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు**

**హైదరాబాద్,అక్టోబర్ 30(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి






**సీఎం రేవంత్ రెడ్డి**
**తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు**
**తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**
**మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**
**ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు**
**24/7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి**
**మొంథా తుఫాన్ సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీ.ఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావుల, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరెట్ నుండి రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణి లు, ఎన్.డి.ఆర్.ఎఫ్.టి, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం మాట్లాడుతూ..శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తామని అన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించి అందుబాటులో ఉండాలన్నారు. వారిని ఆదుకునేందుకు ప్రయత్నం చేయాలని.ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధంరచేస్తున్నామన్నారు.16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని.. ఇది వరి కోతల కాలం అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని..అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలన్నారు.ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని.. రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలన్నారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలన్నారు 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని... అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని... ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని... ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదన్నారు. దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగ అహర్నిశలు ప్రజల వెంటే ఉంటూ ఏర్పాటు చేస్తున్నారని, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించుట మరిన్ని పడవలు కావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షపాతం వలన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావసం కల్పించుటకు 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి దాదాపు 1100 మందికి షెల్టర్ కల్పిస్తూ మౌలిక వసతులు కల్పించామని అన్నారు. డి.ఆర్. ఎఫ్., ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం అందుబాటులో ఉంటూ లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయుటలో జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.వీ.సీ అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు.వర్ష ప్రభావం వల్ల కలిగిన నష్టాలను వివిధ శాఖల అధికారులు క్షుణ్ణం గా క్షేత్ర స్థాయి లో పరిశీలనలు జరిపి నివేదికలను సమర్పించాలన్నారు.అత్యవసర సహాయార్థం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3424. జి.డబ్ల్యూ.ఎం.సి 1800 425 1980 టోల్ ఫ్రీ నెంబర్స్ లకు సంప్రదించాలని కలెక్టర్ కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో రికార్డు వర్షపాతం

**పంటలకు భారీ నష్టం**
**తుపానుతో వరి, పత్తి, మక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని కృషి విజ్ఞాన కేంద్రం నివేదిక**

**వరంగల్, అక్టోబర్ 30 (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంఘం (టీజీడీపీఎస్) ఆధారంగా వరంగల్ జిల్లాలో ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైందని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డా. బిందు మాధురి తెలిపారు. జిల్లాలో అత్యధికంగా పర్వతగిరి మండలంలో 415.5 మిల్లీమీటర్లు, అత్యల్పంగా నల్లబెల్లి మండలంలో 80 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. మండలాల వారీగా చూస్తే ం నెక్కొండ (358.5 మి.మీ.), ఖిల్లా వరంగల్ (347.3 మి.మీ.), సంగెం (332.8 మి.మీ.), వర్ధన్నపేట (324.0 మి.మీ.) మండలాలు అధిక వర్షపాతం నమోదు చేశాయి. మధ్యస్థ వర్షపాతం వరంగల్, రాయపర్తి, చెన్నారావుపేట, గీసుగొండ మండలాల్లో నమోదయ్యింది. తక్కువ వర్షపాతం ఖానాపూర్, పర్వతగిరి (213.3 మి.మీ.), నర్సంపేట (151.3 మి.మీ.), నల్లబెల్లి (110.8, 80.8 మి.మీ.), దుగ్గొండి (110.8 మి.మీ.) మండలాల్లో నమోదైనట్లు పేర్కొన్నారు. ఈ భారీ వర్షాల కారణంగా వరంగల్ జిల్లాలో వరి, మక్కజొన్న, పత్తి పంటలు తీవ్ర నష్టం పొందాయి. అన్ని రకాల ప్రధాన పంటల్లో సుమారుగా 50 శాతం కంటే ఎక్కువ నష్టం సంభవించినట్లు ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయని, పూర్తిస్థాయి నష్టం లెక్కింపు జరుగుతోందని డా. బిందు మాధురి వివరించారు. తుపాను అనంతరం రైతులు తీసుకోవాల్సిన చర్యలు.. సస్య రక్షణ శాస్త్రవేత్త డా. రాజు పంటల రక్షణ కోసం రైతులకు సూచనలు చేశారు. పత్తి పంట... వర్షాల వలన పొలంలో నీరు నిల్వ ఉండకుండా కాల్వలు చేయాలని, తడిసిన పత్తిని నిల్వ చేయరాదని సూచించారు. మొక్కలు పసుపు రంగులోకి మారకుండా ఉండేందుకు పొటాషియం నైట్రేట్ (లీటరు నీటికి 10 గ్రాములు) లేదా 19:19:19 ఎరువు పిచికారీ చేయాలని సూచించారు. గులాబీ పురుగు నియంత్రణకు ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు అమర్చడం, వేపనూనె లేదా స్పినోటారం మందులు వాడాలని తెలిపారు. వరి పంట... పొలం మడుల్లో నీరు నిల్వ ఉండకుండా కాల్వలు చేయాలని, నీరు నిలవకుండా పాయల ద్వారా బయటకు పోయేలా చూడాలని సూచించారు. తెగుళ్ల నివారణకు ట్రైసైక్లోజోల్, మాన్కోజాబ్, ప్రోపికొనజోల్ వంటి మందులు ఉపయోగించాలన్నారు. సుడిదోమ, కంకి నల్లి, కంపు నల్లి వంటి పురుగుల నివారణకు తగిన మందులు పిచికారీ చేయాలని తెలిపారు. కంది పంట... మారుకా మచ్చలు, పూత పెంకు పురుగు, ఫ్యూజరియం తెగుళ్ల నివారణకు స్పైన్ సాడ్ 0.3 మి.లి. లేదా ఫ్లూబెండమ్యాడ్ 0.2 మి.లి. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. తెగుళ్ల నివారణకు మాంకోజాబ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. మిరప పంట.. ప్రస్తుత వాతావరణంలో బూడిద తెగులు, బ్యాక్టీరియా మచ్చ తెగులు, తెల్ల నల్లి, పచ్చ రబ్బరు పురుగులు ఆశించే అవకాశం ఉందని తెలిపారు. బ్యాక్టీరియా తెగుళ్ల నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. ం స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రా. పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. తెల్ల నల్లి నివారణకు స్పిరోమెసిఫెన్ 1 మి.లి. లేదా ఫెన్‌ఫెరాక్సీమెట్ 1.2 మి.లి. వాడాలని సూచించారు. రైతులు ఈ సూచనలను పాటించడం ద్వారా పంటలపై తుపాను ప్రభావాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

## తిరుమల కల్తీ నెయ్యి కేసు

**తిరుమల,అక్టోబర్ 30(జై భీమ్ న్యూస్):**

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసు కీలక మలుపు తిరిగింది. కల్తీ నెయ్యి సరఫరా వెనుక భారీ కుట్ర ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సన్నిహితుడు చిన్నఅప్పన్న అరెస్టుతో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు అప్పన్న రిమాండ్ రిపోర్టులో కుట్ర కోణాలను సిట్ ప్రస్తావించింది. 2022 తితిదే కొనుగోళ్ల విభాగం జీఎంను అప్పన్న సంప్రదించారు. నెయ్యి సరఫరా చేసే భోలేబాబా డెయిరీ యాజమాన్యానికి ఫోన్ చేశారు. ప్రతి కిలో నెయ్యిపై రూ.25 కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు భోలేబాబా డెయిరీ యాజమాన్యం నిరాకరించింది. దీంతో ఆ డెయిరీపై అనర్హత వేటు వేసేలా చిన్నఅప్పన్న కుట్రకు తెరలేపారు. డెయిరీని తనిఖీ చేయాలంటూ తితిదే అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# హుస్నాబాద్ మార్కెట్ యార్డు ను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**పై నుండి వచ్చిన వరద తో నీటిలో మునిగిన మార్కెట్ యార్డు లో ఉన్న వరి ధాన్యం ను పరిశీలించారు.**

**తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ.**





**జై భీమ్ న్యూస్ (హుస్నాబాద్)**

ప్రస్తుతం మార్కెట్ లో ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది.వర్షానికి మార్కెట్లో ఉన్న తన ధాన్యం పూర్తిగా కొట్టుకుపోయిందని కన్నీటి పర్యంతమైన రైతు వీరవ్వ కు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు అందించారు. ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.మార్కెట్ యార్డు లో ఉన్న మొక్కజొన్న పూర్తిగా కొనుగోలు చేయాలని మార్క్ ఫేడ్ అధికారులతో మాట్లాడటం జరిగింది అని మంత్రి అన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాధికారి వాసంతి

**విద్యార్థుల ప్రగతి, భోజన నాణ్యత, రక్షణ చర్యలను సమీక్ష**





**భీమదేవరపల్లి, అక్టోబర్ 30 (జై భీమ్ న్యూస్)**

భీమదేవరపల్లి మండలం లోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంను జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి గురువారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆమె పదవ తరగతి విద్యార్థులతో సమావేశమై, వార్షిక ఫలితాల సాధన కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల ప్రభావాన్ని సమీక్షించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి, రాష్ట్ర విద్యాశాఖ అందిస్తున్న ఫిజిక్స్ వాలా మరియు ఖాన్ అకాడమీ ఆన్‌లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షలతో పాటు ఐఐటీ, నీట్ పరీక్షల్లో కూడా ప్రతిభ కనబరచి సీట్లు సాధించాలి అని విద్యార్థులను ప్రోత్సహించారు. తదుపరి, ఆమె భోజనశాలను సందర్శించి, విద్యార్థులకు అందించే ఆహారం నిర్దేశిత మెనూను అనుసరించి వండుతున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, రక్షణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రి పూట విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు శ్రద్ధగా పర్యవేక్షణ చేయాలని, పాఠశాలలో అమర్చిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేస్తూ ఉండేలా చూడాలని ఆదేశించారు. అలాగే, విద్యాలయానికి కేటాయించిన పనులను సమయానికి పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విమానంలో గుండెపోటుతో ప్రయాణికుడు మృతి

**హైదరాబాద్,అక్టోబర్ 30(జై భీమ్ న్యూస్):**

జెడ్డా నుంచి శంషాబాద్ వస్తున్న విమానంలో ప్రయాణికుడికి గుండెపోటు వచ్చింది. జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానంలో నగరంలోని అంబర్‌పేటకు చెందిన మహ్మద్ ఖాసీం(79)కు ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ అవుతుందనగా చాతీలో నొప్పి వస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ సిబ్బందికి చెప్పారు. వారు అతనికి సీపీఆర్ చేశారు. ఉదయం 9.27 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం ల్యాండ్ అయిన వెంటనే ఎయిర్‌పోర్టులోని అపోలో ఆస్పత్రికి తరలించారు. ఖాసీంను పరిశీలించిన డాక్టర్లు అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని ప్రైవేటు అంబులెన్స్‌లో అంబర్‌పేటలోని స్వగ్రహానికి తరలించారు.

# వరద ముంపులో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందేలా చర్యలు





**జిల్లా కలెక్టర్ డా.సత్య శారద వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

వరద ముంపు లో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.ఎన్ నగర్ లో ఎస్. డి.ఆర్.ఎఫ్ బృందాలు బోటు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని బి.ఆర్ నగర్ లో ప్రజలకు ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. నగర పరిధి లోని 40 వ డివిజన్ లోని బీరన్న కుంట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి బాధితులను పరామర్శించి అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద నీరు పూర్తి స్థాయి లో తగ్గేవరకు పునరావాస కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదని, ఎన్టీఆర్ నగర్ సంతోష్ మాత కాలనీ ప్రాంతాల్లో వరద ఉధృతి కొనసాగుతున్నందున 12 మోరీ ప్రాంతం నుండి డ్రోన్ ద్వారా ఆహారాన్ని అందజేయడం జరిగిందని, వరద ప్రవాహం తగ్గిన అనంతరం బాధితులను ట్రాక్టర్ ద్వారా పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.ఆర్ నగర్ లో మృతి చెందిన వృద్ధుని కుటుంబ సభ్యులను కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి పరామర్శించారు. హన్మకొండ సెషన్స్ జడ్జి నిర్మలా గీతాంబా తో కలసి బాధితుల కోసం తయారు చేసిన ఆహార పొట్లాలను జడ్జి, సి.పి, కలెక్టర్ లు సంయుక్తం గా అందజేశారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు పల్లం పద్మ, తూర్పాటి సులోచన సారయ్య, గాంధే కల్పన నవీన్, డి.ఎ.ఓ అనురాధ, డి.ఎం.హెచ్.ఓ సాంబశివరావు, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలో 229.6 ఎంఎం వర్షపాతం నమోదు





**భీమదేవరపల్లి మండలం లో అత్యధిక వర్షపాతం**

**నగరంలో 15 కాలనీల్లో తీవ్ర వరద ప్రభావం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

హనుమకొండ జిల్లాలో ఈ నెల 29న ఉదయం 8:30 నుండి 30వ తేదీ (గురువారం) 8:30 గంటల వరకు 229.6ఎంఎం వర్షపాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లాలో కురిసిన వర్షపాతం, వరద ప్రభావం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ గురువారం వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో 390.6 ఎంఎం, వేలేరు 313.8 ఎంఎం, కాజీపేట 313.6 ఎంఎం, ధర్మసాగర్ 312.8 ఎం ఎం, హనుమకొండ 310.8ఎంఎం, ఎల్కతుర్తి 295.4 ఎంఎం, హసన్ పర్తి 252.4ఎంఎం, ఐనవోలు 208.4 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. హనుమకొండ పట్టణంలో 15 కాలనీలు గోకుల్ నగర్, ఇందిరమ్మ కాలనీ, పోచమ్మ కుంట, హనుమకొండ చౌరస్తా, ఎన్జీవోస్ కాలనీ రోడ్, భగత్ సింగ్ కాలనీ, పోస్టల్ కాలనీ, జవహర్ కాలనీ, భీమారం మెయిన్ రోడ్, కాపు వాడ, వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ప్రగతి నగర్, తిరుమల్ నగర్ లు వరద నీటి ముంపునకు గురైనట్లు తెలిపారు. జిల్లా పరిధిలో 5 లో లెవెల్ కాజ్ వే లలో మూడింటి పై నుండి వరద నీరు ప్రవహిస్తుందన్నారు. ఇందులో నడికూడ మండలం కంఠాత్మకూర్, ఆత్మకూరు మండలం కటాక్ష పూర్ చెరువు లో లెవెల్ కాజ్ వే, ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ నుండి జిలుగుల రోడ్డులో శివాలయం వద్ద ఉన్న కాజ్ వే పై నుండి వరద నీరు ప్రవహిస్తుందన్నారు. జిల్లాలో 920 చెరువులకు గాను 500 చెరువులు మత్తడి పోస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఐనవోలు మండలం కొండపర్తి చెరువు కట్ట, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి చెరువు కట్ట, ధర్మసాగర్ పెద్ద చెరువు ఉత్తర ప్రధాన కాలువ 9 చోట్ల దెబ్బతిన్నట్లు వెల్లడించారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ పరిధిలోని చెన్నబోయిన కుంట కు అప్రాన్ వేరింగ్ కోట్ దెబ్బతిన్నట్లు తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఐనవోలు మండలం కొండపర్తి లో ఒకరు, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఒకరు మరణించారని పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో రెండు గేదెలు, మూడు ఆవులు, వేలేరు మండలంలో ఎద్దు, ధర్మసాగర్ మండలంలో రెండు గేదెలు, ఆరు ఆవులు మృతి చెందాయని తెలిపారు. అలాగే జిల్లాలో 10 ఇండ్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ముంపు ప్రభావం ఉన్న కాలనీల నుండి 896 మంది ని ఖాళీ చేయించి 12 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు. ఇందులో కాజీపేట ప్రగతి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలకు చెందిన 156మంది విద్యార్థులను మడికొండలోని రెసిడెన్షియల్ బాలికలు, బాలుర పాఠశాలల్లో చేర్పించినట్లు తెలిపారు . గుండ్ల సింగారంలో సాయిబాబా ఫంక్షన్ హాల్లో వందమంది, వనమాల కనపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐదుగురికి, ప్రగతి నగర్ లోని ఐడియల్ స్కూల్ లో 60 మంది , బంధం చెరువు దగ్గర ఉన్న భవిష్య నిధి కార్యాలయంలో 60 మంది, సి ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కు చెందిన 470 మంది విద్యార్థినిలను హసన్పర్తి లోని రెండు కేంద్రాలు, మడికొండలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలకు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా తిరుమల కాలనీకి చెందిన 17 మంది, టీఎన్జీవోస్ కాలనీకి చెందిన 18 మంది, కాపు వాడ కు సంబంధించిన పదిమందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. జిల్లాలో ఆర్ అండ్ బి పరిధిలోని 12రోడ్లు, పంచాయతీరాజ్ కు సంబంధించి 21 రోడ్లు దెబ్బతిన్నట్లు తెలిపారు. జిల్లాలో వరి పంట 33348 ఎకరాలు, పత్తి 750 ఎకరాలు, మొక్కజొన్న 620 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వరద సహాయక చర్యల్లో డీఆర్ఎఫ్ 27 మంది సభ్యులు, ఆరు బోట్లు, ఎస్డిఆర్ఎఫ్ 30 మంది సభ్యులు, ఒక బోటు, ములుగు నుండి ఎస్ డి ఆర్ ఎఫ్ 69మంది సభ్యులు, రెండు బోట్లు ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. జిల్లాలో దాదాపు తొమ్మిది వేల మందికి ఆహార ప్యాకెట్లు, తాగునీటి సరఫరా బోట్లు, డ్రోన్స్ ద్వారా వరద ముంపు ప్రాంతాలు, పునరావాస కేంద్రాలలో పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వివరించారు.

# మానవత్వం చాటిన శ్రీ బాలాజీ పరపతి సంఘం సభ్యులు

**అగ్ని ప్రమాద బాధితుడికి 40 వేల రూపాయల ఆర్థిక సహాయం**

**హసన్‌పర్తి, అక్టోబర్ 30 (జై భీమ్ న్యూస్)**

మానవత్వం ఇంకా మన సమాజంలో సజీవంగా ఉందని చాటిచెప్పారు హసన్‌పర్తి శ్రీ బాలాజీ పరపతి సంఘం సభ్యులు. తన స్నేహితుడి టైలర్ షాపులో ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో, సహాయం చేయాలనే తత్వంతో టైలర్ మిషన్‌లను బయటకు తీస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ పేలి తీవ్రంగా గాయపడ్డ భయ్యా సదానందం, ప్రస్తుతం నగరంలోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీ బాలాజీ పరపతి సంఘం సభ్యులు, మానవత్వ దృక్పథంతో భయ్యా సదానందం చికిత్స కోసం రూ.40,000 ఆర్థిక సహాయాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, సభ్యులు పాపిశెట్టి శ్రీధర్, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, అరెల్లి వెంకటస్వామి, ఎలుక రాజు సదానందం, కోడెల మురళి, గౌరీశెట్టి కృష్ణమూర్తి, పుల్ల దుర్గారావ్, పెద్దమ్మ శ్రీనివాస్, గోపరాజు ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ భయ్యా సదానందం త్వరగా కోలుకొని తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులతో ఆరోగ్యంగా జీవించాలనే



మనస్ఫూర్తి ఆకాంక్షతో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి, పెద్దమ్మ తల్లి దేవతలను ప్రార్థిస్తున్నాం” అని తెలిపారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్.ఎల్.సి. కార్యక్రమం

**విద్యార్థుల నేతృత్వ సమావేశం విశేషంగా ఆకట్టుకుంది**

**కాజీపేట, అక్టోబర్ 30 (జై భీమ్ న్యూస్)**

కాజీపేటలోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల నేతృత్వ సమావేశం (స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్ – ఎస్.ఎల్. సి) ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ అండ్ డి. స్వాతి లక్ష్మి, జోనల్ డి.జి.ఎం. రిజ్వానా ఇమ్రాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వాతి లక్ష్మి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు తమ నేతృత్వంలో సమావేశాలు నిర్వహించడం ఒక గొప్ప అభివృద్ధి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ విద్యా పురోగతిని తల్లిదండ్రులకు ప్రదర్శించడం, తమ అభ్యాస అనుభవాలను పంచుకోవడం ద్వారా మాట్లాడే నైపుణ్యం, విశ్వాసం పెంపొందించుకుంటారు” అని పేర్కొన్నారు. తదుపరి జోనల్ డి.జి.ఎం. రిజ్వానా ఇమ్రాన్ మాట్లాడుతూ విద్యార్థులు ఎస్.ఎల్.సి. కోసం తరగతి గదులను స్వయంగా అలంకరించడం, వివిధ మార్గాల్లో తమ అభ్యాసాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయం. వారు నేర్చుకున్న భావనలపై ప్రసంగాలు ఇవ్వడం, తల్లిదండ్రులతో తమ పురోగతిని చర్చించడం వారి బాధ్యతా భావం మరియు అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా స్థానిక ఎం.ఇ.ఓ. బి. మనోజ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ తేజావత్ అనిత, వైస్ ప్రిన్సిపల్ అనూష, ఆర్ట్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులు స్వప్న, స్నేహ, జ్యోతి, విజయ, హ్యారీ రాజన్, రేష్మా, వీరన్న తదితరులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి ప్రశంసలు కురిపించారు.



# రాయపర్తి ఎంపీడీవో నిర్వాకం అధికారుల అహంకారం



10/27/25, 12:34 PM (2) WhatsApp 28-10-2025

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ వరంగల్ గారి కి నమస్కరించి వ్రాయునది.

అమ్మా!

నేను తూర్పాటి స్వప్న భర్త లేట్ మల్లేష్ వయసు 39 సంవత్సరాలు వృత్తి టైపిస్ట్ రాయపర్తి ఎంపీడీవో ఆఫీస్, వరంగల్ జిల్లా, నివాసం: కేకే రెడ్డి అపార్ట్మెంట్స్ ఫాతిమా నగర్ హనుమకొండ జిల్లా గారిని వ్రాసి ఇచ్చు ఫిర్యాదు... నా భర్త అయినా కీ. శే సిరిజంగం మల్లేష్ గారు వృత్తిరీత్యా టీచర్ ఉద్యోగం చేస్తూ 2013లో మరణించినందున... గౌరవ ప్రభుత్వం నాకు టైపిస్ట్ ఉద్యోగం ఇవ్వనైనది.నా ఉద్యోగ విధులను నిర్వహించుకుంటూ హనుమకొండ జడ్పీ లో, మరియు జనగామ జడ్పీ లో నా విధులను సక్రమంగా నిర్వహించడం జరిగింది. 2022 లో జరిగిన ట్రాన్స్ఫర్ లో భాగంగా వరంగల్ జిల్లా రాయపర్తి మండల ఎంపీడీవో ఆఫీస్ కు నన్ను బదిలీ చేయడం జరిగింది. అప్పటినుంచి నేను విధులకు సక్రమంగా గైర్హాజరు లేకుండా హాజరవుతూ నా విధులను సక్రమంగా నిర్వహించడం జరిగింది. గత కొంతకాలంగా మా ఎంపీడీవో గారు గుగులోతు కిషన్ నాయక్ గారు, జూనియర్ అసిస్టెంట్ ఎండి కమాలుద్దీన్ నన్ను నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ, నన్ను చెప్పుకోని విధంగా మాటలు తిడుతూ, అసభ్యకరంగా దుర్భాషలాడుతూ ఒసేయ్ సిగ్గులేని దాన, బిత్తిరి ముండా, సైకో దాన అంటూ నా ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నారు. 2022 నుంచి 2025 వరకు నా వద్ద 74,520 రూపాయలు లంచం రూపంలో తీసుకుని నా బిల్స్ చేయకుండా, సర్వీస్ రెగ్యులేషన్ మరియు ఇంక్రిమెంట్స్ లేకుండా,జీతం చేయకుండా నన్ను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నా జీతం చేయండి అని చెప్పి మొర్రో అని మొత్తుకున్న నన్ను పట్టించుకోకుండా నా విధులకు, మరియు నా పట్ల పట్టింపు లేని ధోరణి ప్రదర్శిస్తున్నారు. నా దగ్గర నుంచి డబ్బులు తీసుకొని నా బెనిఫిట్స్ కోసం పట్టించుకోకుండ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఎందుకు ఇలా చేస్తున్నారు అని అడిగితే నీకు దిక్కున్న కాడ చెప్పుకోవే! అని అసభ్య పదజాలంతో మాట్లాడుతూ, నాకు డబ్బులు ఇస్తేనే పనిచేస్తానని సదరు ఎంపీడీవో గారు మరియు జూనియర్ అసిస్టెంట్ కమాలుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ చిలుక ప్రవీణ్ లు తెగేసి చెప్తున్నారు. మేము జీతం చేయము, నీ బెనిఫిట్స్ రాకుండా చేయము. నువ్వు ఏం చేసుకుంటావో చేసుకో... నీకు దిక్కున్న చోట చెప్పుకో పోవే అంటూ దుర్భాషలాడుతున్నారు. ప్రతినెల మాకు లంచం ఇస్తేనే నీకు జీతం చేస్తాం. లేకుంటే చేసేదే లేదు. మన వి.ఆర్.ఓ కృష్ణమూర్తి కి ప్రతినెల 5000 రూపాయలు ఇస్తేనే అతడికి జీతం చేస్తున్న అని, నువ్వు కూడా ఇస్తేనే నీకు జీతం చేస్తానని గౌరవ ఎంపీడీవో గారు నన్ను లంచం కోసం జూనియర్ అసిస్టెంట్ కమాలుద్దీన్ కు డబ్బులు కొడితేనే నీ రెగ్యులేషన్ ఫైల్ మూవ్ చేస్తానని, లేదంటే నువ్వు కలెక్టర్ కు చెప్పుకున్న, జడ్పీ సీఈఓ చెప్పుకున్న, నువ్వు మినిస్టర్ కు చెప్పుకున్న నాకు ఒరిగేదేమీ లేదని నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.నేను ఒక స్త్రీ అని చూడకుండా నన్ను రిమోట్ ఏరియాలకు విధుల కోసం కేటాయిస్తున్నాడు. సార్ నేను అమ్మాయిని నన్ను ఇబ్బందులకు గురి చేయొద్దని చెప్పిన కూడా వినకుండా నన్ను గతంలో మండల కేంద్రానికి దూరంలో ఉండబడే గ్రామాలైన కేశవపూర్, గన్నారం గ్రామాలకు పంపించి ప్రజాపాలన డ్యూటీ వేయించడం జరిగింది. అయినప్పటికీ నా విధులను సక్రమంగా నిర్వహించడం జరిగినది. నేను టైపిస్టుని అని చెప్పినా కూడా వినకుండా నాకు డ్యూటీలు వేస్తూ నన్ను మానసికంగా వేధించడం జరిగింది. సార్ ఇలా ఎందుకు చేస్తున్నారని ప్రశ్నిస్తే? నీకు మెమో ఇస్తా నువ్వు ఏం చేసుకుంటావో చేసుకో పోవే! అని దుర్భాషలాడిన సందర్భంలో గతంలో మా ఉద్యోగ సంఘాలకు ఫిర్యాదు కావడం జరిగింది. ఉద్యోగ సంఘాలకు ఫిర్యాదు చేస్తావా అని, నువ్వు ఏం పీక్కుంటావో పీక్కోవే నీ సంగతి చూస్తా.. నీ స్థాయి ఏంటి నా స్థాయి ఏందే పిచ్చిదానా, సైకోదాన ,బ్లాక్ మెయిల్ చేస్తున్నావానే పిచ్చకుంట్ల దాన అని గౌరవ ఎంపీడీవో గారు నన్ను ఘోరంగా అవమానిస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్ అయిన ఎండి కమాలుద్దీన్ తనే ఎంపీడీవో అనే రీతిలో వ్యవహరిస్తూ తన భార్యకు నా ద్వారా డబ్బులు కొట్టమంటూ, కొట్టకపోయినట్లయితే నీ మీద చర్యలు తీసుకునేటట్టు నేను ఎంపీడీవో పై ఒత్తిడి తీసుకొస్తానని బెదిరిస్తున్నాడు. ఒసేయ్ పిచ్చిదానా, సైకో దాన అని నన్ను నానా దుర్భాషలు తిడుతున్నాడు. నేను ఎంత లంచమైనా తీసుకుంటా నువ్వు ఏం పీక్కుంటావే పీక్కో వే అని సదరు జూనియర్ అసిస్టెంట్ నా పట్ల అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నాడు. గౌరవ ఎంపీడీవో గారు వరుణ్ అనే అటెండర్ ద్వారా డబ్బులు కొట్టమని వేధిస్తున్నాడు.

ఎంపీడీఓ గారు నన్ను అతని ఛాంబర్ లోకి పిలుచుకొని మానసికంగా మరియు శారీరకము గా నన్ను ఇబ్బంది పెట్టేవాడు. అది ఎవరికీ చెప్పుకోలేక నరకం అంభవించాను.. అది కాకుండా నా దగ్గర నుంచి లంచాలు తీసుకొని నా యొక్క బెనిఫిట్స్ రాకుండా మరియు రెగ్యులరైజ్ జీతం మరియు ఇంక్రిమెంట్స్ రాకుండా అడ్డుకుంటున్న ఎంపీడీవో కిషన్ నాయక్ గారిపై, జూనియర్ అసిస్టెంట్ ఎండి కమాలుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ చిలుక ప్రవీణ్ లపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రార్థిస్తున్నాను.

T. Swapna 9963689856

ఇట్లు
తూర్పాటి స్వప్న
W/o లేట్ మల్లేష్.
(Typist MPDO office Rayaparthy)

DPO
pls enquire
Pl. hv report by 29.10.25
28/10

https://web.whatsapp.com 1/1




**రాయపర్తి ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలి**
**ఎంపీడీవో కార్యాలయ నిధులపై విచారణ చేపట్టాలి**
**కార్యదర్శులరా ఖబర్దార్ మహిళను వేధిస్తే ఊరుకునేది లేదు**
**సమాధానం చెప్పాల్సిన ఎంపీడీవో కార్యదర్శి కలుపుతున్నాడు**
**ఎంపీడీవో అధికార బలుపు ఎంతకైనా దిగజారుతుంది**
**బాధిత మహిళకు అండగా ఉంటాం జై భీమ్ ఛైర్మన్ డాక్టర్ బరిగెల శివ**

**రాయపర్తి జై భీమ్ న్యూస్:-**

రాయపర్తి మండలం ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్ట్ స్వప్నపై ఎంపీడీవో,బి కిషన్,జూనియర్ అసిస్టెంట్ ఎండి కమాలుద్దీన్, చేస్తున్న వేధింపుల పట్ల బాధిత మహిళ జిల్లా కలెక్టర్ ను ఏసీబీ కార్యాలయాన్ని ఆశ్రయించి ఆధారాలతో కూడిన లిఖితపూర్వక వినతి పత్రాన్ని సమర్పించడాన్ని పూర్తిగా సమర్థిస్తూ రాయపర్తి మండల ఎంపీడీవో ,జూనియర్ అసిస్టెంట్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ డిమాండ్ చేశారు.ఎంపీడీవో బి. కిషన్.జూనియర్ అసిస్టెంట్ ఎండి కమాలుద్దీన్ ఇరువురు టైపిస్ట్‌పై పలు రకాల మానసిక దాడులు చేస్తూ వ్యక్తిగతంగా శారీరకంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయడాన్ని జై భీమ్ సంస్థ తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు.అధికార హోదాకు తగ్గట్టుగా విధులు నిర్వహించాల్సిన ఎంపీడీవో,జూనియర్ అసిస్టెంట్ వాళ్ల కార్యాలయంలోనే పనిచేస్తున్న ఒంటరి మహిళను, సాధారణ మహిళను టార్గెట్ చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తుండడంతోపాటు పలు రకాల ఇబ్బందులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సహించడానిధిగా భావించాల్సి ఉందని హెచ్చరించారు.బాధిత మహిళకు న్యాయం జరిగే వరకూ జైభీమ్ సంస్థ అండగా ఉంటూ రక్షణ కల్పిస్తుందని హెచ్చరించారు.అధికారులపై అభియోగం జరిగితే కార్యదర్శులు స్పందించడం సిగ్గుచేటు అన్నారు.బాధిత మహిళ వినతి పత్రాన్ని స్వీకరించి ఆయా శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని గుర్తు చేశారు.

**బాధిత మహిళా ఆవేదన..**

ఎంపీడీవో పై, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ లపై టైపిస్టు స్వప్న ఈ నెల 28వ తారీకున వరంగల్ జిల్లా కలెక్టర్ కు కలెక్టర్ ఆదేశించిన దాంట్లో భాగంగా ఏసీబీ అధికారులను ఆశ్రయించినందున ఎంపీడీవో ఉద్దేశపూర్వకంగా నేను చేసిన ఆరోపణలను తోసి పుచ్చడానికి గాను గ్రామపంచాయతీ కార్యదర్శులతో 29న పత్రిక విలేకరుల సమావేశం పెట్టించి బాధితురాలు చేస్తున్నా ఆరోపణలు నిజం కావున్నట్లు , దురుద్దేశపూర్వకముతో ఎంపీడీవోపై దుష్ప్రచారం చేస్తున్నారని కార్యదర్శులు ఈ పత్రిక విలేకరుల సమావేశంలో చెప్పడం శోచనీయం. వారు గ్రామాలలో ఫీల్డ్ వర్క్ లో ఉండేవారు. నేను ఆఫీసులో టైపిస్ట్ బాధ్యతలు నిర్వర్తించేదానను, ఆఫీసులో జరిగే అంతర్గత విషయాలు సదరు కార్యదర్శులకు ఎలా తెలుస్తాయో వారే అర్థం చేసుకోవాలి. ఇట్టి విషయంపై కార్యదర్శులు ప్రెస్ మీట్ పెట్టడాన్ని నేను తప్పు పట్టడం లేదు. కానీ నేను చేసిన ఆరోపణల పట్ల ఒక కిందిస్థాయి ఉద్యోగినిగా నాకు వారు మద్దతు ఇవ్వాల్సింది, కానీ వారు అలా నాపైన ఆవాకులు చెవాకులు ఎందుకు పేలుతున్నారో అర్థం కావడం లేదు.ఎంపీడీవో ఎంపీడీవో సంఘాల బాధ్యులుగా ఉన్నారన్న కారణంతో నాపై అక్కసు వెళ్ళగక్కడం భావ్యం కాదని కార్యదర్శులకు విన్నవిస్తున్నాను. నా వ్యక్తిగత అవసరాలకు నేను కిందిస్థాయి సిబ్బందికి డబ్బులు కొడుతున్నాననే ఉద్దేశంతో మాట్లాడటం బాధాకరం. ఇట్టి విషయమై కార్యదర్శులు ఆలోచించుకోవాలి. నాకు ఫోన్ పే,గూగుల్ పే లేదు. ఇట్టి అన్ని పేమెంట్స్ మా తండ్రిగారైన తూర్పాటి జగదీశ్వర్ తరపున వారు ఫోన్పే ద్వారా జరిపినవేనని గుర్తుంచుకోవాలి. ఎంపీడీవో నా సర్వీస్ రూల్స్, రెగ్యులరైజేషన్ కోసం ఇంక్రిమెంట్స్ ఇతరత్రా బెనిఫిట్స్ కోసం జూనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్లను పురమాయిస్తేనే నేను మా నాన్న ద్వారా డబ్బులు కొట్టించడం జరిగిందన్న విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలి అని కార్యదర్శులకు విన్నపం. నాకు జూ. అసిస్టెంట్ అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్లకు ఎలాంటి లావాదేవీలు ఉంటాయి ? అని మీరంతా మరొకసారి ఆలోచించుకోవాలని నా విన్నపం. తప్పును తప్పనని వారు తప్పుడు మనుషులు అవుతారు తప్ప, నిజాయితీపరులు కాలేరు. మానవతా దృక్పథంతో ఆలోచించి మీ దాతృత్వాన్ని, మానవత్వం చాటుకోవాలని మీ అందరికీ సవినయంగా మనవి చేస్తున్నాను. పునరాలోచించుకొని మీ ఖండన వెనక్కి తీసుకోవాలని నా విన్నపం..తప్పుడు ఆరోపణలు చేసినట్లయితే నేను ఉరికంబం ఎక్కడానికైనా సిద్ధం అంటూ సమాజం దృష్టిలో తన నిజాయితీని కనపరిచారు.

# గోపాల్పూర్ చెరువు కోతతో మునిగిన కాలనీలను పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**ప్రజల పునరావాసం, సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాలు**



**హన్మకొండ, అక్టోబర్ 30 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాల్పూర్ చెరువు కోత కారణంగా వివేక్ నగర్, అమరావతి నగర్ వంటి కాలనీలు నీటమునిగిన నేపథ్యంలో పరిస్థితిని స్వయంగా పరిశీలించారు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తక్షణమే పరిష్కరించాలి. నీటమునిగిన ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి తగిన ఆహారం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు అందించాలి” అని అధికారులకు సూచించారు. హన్మకొండ కలెక్టర్ తో ఫోన్‌లో మాట్లాడి, రెవిన్యూ, మున్సిపల్, పోలీస్, ఫైర్ సర్వీస్ శాఖల అధికారులు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో అకాల వర్షాలు కురిసి ప్రజల ఇళ్లు, ఆస్తులు దెబ్బతిన్నాయి. ఈ నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తాం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పరిశీలనలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి పూర్ణచందర్, అనిత, చింత రమేష్ తదితరులు పాల్గొన్నారు. వివిధ కాలనీల ప్రజలు ఎమ్మెల్యేకి తమ సమస్యలను వివరించారు.

# కాలనీవాసులను కాపాడిన సీపి

**నిరంతర సహాయక చర్యలు చేపడుతున్న సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**
**అలంకార్ టాకీస్ సమ్మయ్య నగర్ సిపి సహాయక చర్యలు**

**వరంగల్ జై భీమ్ న్యూస్:-**

ఇతనొక పోలీస్ ఉన్నత అధికారి అనుకుంటారా ప్రభుత్వ పక్షాన ప్రజాసేవ సహాయక చర్యల అధిపతి అనుకుంటారా ప్రజలను కాపాడే బాధ్యతాయుతమైన ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన సేవకులు అనుకుంటారా ఏమైనా అనుకోండి గాని బుధవారం హన్మకొండ సమ్మయ్య నగర్ ప్రాంతంలో నీట మునిగిన కాలనీ ప్రాంతాలను రక్షించడానికి ఉధృతంగా పారుతున్న వరద నీటిని సైతం లెక్కచేయకుండా మున్సిపల్ రెవెన్యూ పోలీస్ అధికారులను సమన్వయపరిచి పలు కాలనీల గుండా పెద్ద ఎత్తున కొనసాగుతున్న నీటి వరద నుండి ప్రజలను రక్షించడానికి సహాయక చర్యలు చేపట్టారు.పలు ప్రధాన చెరువులు ఆయకట్టలు తెగిపోవడంతో ఉధృతంగా దూసుకు వస్తున్న వరద నీటితో ఒక్కసారిగా పలు ప్రధాన కాలనీలన్నీ నీట మునగడమే కాకుండా ప్రజలను ఎక్కడలేని భయభ్రాంతులకు గురి చేయడంతో అన్ని కాలనీలలోని ప్రజలు భవనాల ఉపరితలం పైకి ఎక్కి ప్రాణాలను కాపాడుకున్నారు.ఉదయం నుంచి ఎడతెరిపి సాగుతున్న వరద ఉధృతిని దారి మళ్లించడానికి డ్రైనేజ్ సిస్టంను దగ్గరుండి పరిశీలించి వరద బాధిత ప్రాంతాల నుండి నీటిని బయటకు వెళ్ళగొట్టుతుండమే కాకుండా ప్రజలను అప్రమత్తం చేసి కావలసిన సహాయక చర్యలను ఏర్పాటు చేయడంలో తనామూకలై ప్రజల ప్రాణాలను తన ప్రాణాలుగా భావించి ప్రజలను కాపాడాలని అట్టి బాధ్యతను తన బుజస్కందాలపై వేసుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ అందరికన్నా ముందు వరద బాధిత ప్రమాద ప్రాంతానికి చేరుకొని నిరంతర సహాయక చర్యలు చేపడుతున్నారు.పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజు వేస్తూ ప్రజా రక్షణ సహాయక చర్యలు చేపడుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య

**హైదరాబాద్,అక్టోబర్30(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసేలా చేస్తున్న మంత్రివర్గ విస్తరణను ఆపాలని బిజెపి ఎన్నికల సంఘాన్ని కోరింది. ఇది కేవలం ఓ వర్గం వారిని మచ్చిక చేసుకునే చర్య తప్ప మరోటి కాదని పేర్కొంది. ఓ వర్గం ఓట్ల కోసమే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేపట్టారని విమర్శించారు. అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్‌లో పోటీ చేశారని భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణను ఆపాలని సీఈవోను కోరారు. తెలంగాణ భాజపా నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని అందులో పేర్కొన్నారు. మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్ణయించారు. ఈ నెల 31న విస్తరణకు అవకాశం ఉందని, అజారుద్దీన్‌కు ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కొందరు మంత్రుల శాఖల్లో మార్పులు జరగవచ్చని కూడా తెలుస్తోంది. ఈక్రమంలో సీఈవోను భాజపా నేతలు కలిసి ఫిర్యాదు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయ న్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని అంటూ పాయల్ శంకర్ అన్నారు. ఒకవేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలి అనుకుంటే ఎన్నిక తర్వాత ఇవ్వాలి. కానీ ఉన్నఫళంగా మంత్రివర్గ విస్తరణ చేయడం, అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ అంశాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. మర్రి శషిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల లబ్ది కోసం ఒక వర్గం ఓట్లు కోసం అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తున్నారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem TV

# నా నటనకు రిటైర్మెంట్ లేదు

### మాస్ జాతర హీరో రవితేజ

'మాస్ జాతర' అంటూ ఆడియన్స్‌ను అలరించడానికి సిద్ధమయ్యారు హీరో రవితేజ. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో రవితేజ ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చినట్లు తెలిపారు. నటనకు రిటైర్మెంట్ తీసుకోను. నా చివరి శ్వాస వరకూ నటిస్తూనే ఉంటాను. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోను. అందుకే అవి నన్ను ప్రభావితం చేయవని రవితేజ తెలిపారు. ఈ సినిమా కొంచెం ఆలస్యమైంది. దీని చిత్రీకరణలో నాకు కొన్ని గాయాలు అయ్యాయి. వాటి కారణంగానే చాలాసార్లు వాయిదా పడింది. సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నాం, తర్వాత వేసవిలో రావాలనుకున్నాం, వినాయక చవితికి రిలీజ్ చేద్దాం అనుకున్నాం.. ఆ తేదీలేవీ కుదర్లేదు. ఇన్ని రోజులకు విడుదల చేస్తున్నాం. ఇదే సరైన సమయమని అనుకుంటున్నా. ఏది జరిగినా మన మంచికే. నా కెరీర్‌లో సినిమా ప్రారంభించిన తర్వాత ఇంత ఆలస్యం ఎప్పుడూ కాలేదు. మొదటిసారి ఇలా జరిగిందన్నారు. జయాపజయాలను నేను పట్టించుకోను. నా పని చేస్తూ వెళ్తాను. ఎవరికైనా నేను ఇచ్చే సలహా ఇదే. మన పనిని వందశాతం కష్టపడి చేస్తూ వెళ్తే ఏదో ఒకరోజు దానికి తగిన ఫలితం వస్తుందని నమ్ముతాను. ఆత్మవిశ్వాసం తగ్గిపోతే ఏదీ సాధించలేరు. అన్నిటికంటే మనపై మనకు నమ్మకం ముఖ్యం.





# మహాకాళిగా కన్నడనటి భూమిశెట్టి

తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబవుతోంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ చిత్రంలో మహాకాళిగా కన్నడ నటి భూమి శెట్టి నటించనున్నట్లు తెలిపారు. 'విశ్వంలోనే అత్యంత శక్తిమంతమైన సూపర్ హీరోలు రానున్నారు' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. భూమి శెట్టి ఇటీవల 'కింగ్డమ్'లో కనిపించిన విషయం తెలిసిందే. అందులో సత్యదేవ్ భార్యగా ఆమె అలరించారు. ఇక 'మహాకాళి' షూటింగ్ ఇప్పటికే 50 శాతం పూర్తయినట్లు సమాచారం . ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా (ం÷ఖబరజా। ఐరజీనినిజీ) శుక్రాచార్యుడిగా నటిస్తున్నారు. గతంలో ఈ సినిమా గురించి ప్రశాంత్ వర్మ (ఖసజీబజీనిబిర ÷ఎజీసపజీ) మాట్లాడుతూ.. మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.

# మార్చి 19న లాక్ చేసిన టాక్సిస్




'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ నటుడు యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్ యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు వార్తలు వచ్చాయి. సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండడంతో విడుదల తేదీ మారబోతుందని టాక్ వచ్చింది. అయితే ఈ రూమర్స్‌పై తాజాగా చిత్రబృందం స్పందిస్తూ.. విడుదల తేదీలో మార్పులు లేవంటూ ప్రకటించింది. చెప్పిన డేట్ ప్రకారమే వచ్చే ఏడాది మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కియార అద్వానీ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# నేడు బాహుబలి: ది ఎపిక్ విడుదల




### బాహుబలి-3పై ప్రేక్షకుల్లో ఉత్కంఠ

తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన 'బాహుబలి: ది బిగినింగ్' , 'బాహుబలి: ది కన్‌క్లూజన్ సినిమాలు ఇప్పుడు ఒకే వెర్షన్‌గా 'బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' టైటిల్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్స్ గురువారం రాత్రి నుంచే ప్రారంభం కానుండగా, అన్ని ఫార్మాట్లలో సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. కొద్ది రోజులుగా ' బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' చివర్లో బాహుబలి 3 పై ప్రకటన ఉంటుందంటూ ప్రచారం జోరుగా సాగింది. అయితే, నిర్మాత శోభు యార్లగడ్డ ఇప్పటికే ఈ రూమర్లపై క్లారిటీ ఇచ్చారు. బాహుబలి 3 ప్రాజెక్ట్ గురించి ఇంకా చాలా వర్క్ చేయాల్సి ఉందని, ప్రస్తుత ఎడిట్‌లో అలాంటి ఎలాంటి ప్రకటన లేదని ఆయన స్పష్టం చేశారు. బాహుబలి 3 ప్రస్తావన లేకపోయినా, ఓ సర్ప్రైజ్ మాత్రం ఉండవచ్చని శోభు ఇటీవలే సూచించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అదేంటో తెలుసుకోవడానికి అందరూ ఎదురు చూస్తుండగా, ఇప్పుడు రాజమౌళి పరోక్షంగా దానిపై క్లారిటీ ఇచ్చినట్లు కనిపిస్తోంది. 'బాహుబలి: ది ఎపిక్' ప్రమోషన్స్‌లో భాగంగా విడుదలైన రాజమౌళి, ప్రభాస్, రానా చిట్‌చాట్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గంటకుపైగా నిడివి గల ఈ వీడియోలో సినిమా వెనుక జరిగిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బాహుబలి: ది ఎపిక్'లో అవంతిక లవ్ స్టోరీ, కొన్ని పాటలు, కొన్ని సన్నివేశాలు కటింగ్‌లో తొలగించాం. కథాంశాన్ని మరింత సూటిగా చూపించడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు. అలాగే, అందరూ బాహుబలి 3 వస్తుందని అనుకుంటున్నారని ప్రస్తావిస్తూ, అది కాదు అని స్పష్టంచేశారు. కానీ, ఒక స్పెషల్ సర్ప్రైజ్‌ను మాత్రం కన్ఫర్మ్ చేశారు. రాజమౌళి వెల్లడించిన ప్రకారం, బాహుబలి ఎపిక్ వెర్షన్ ఇంటర్వెల్‌లో 3డి యానిమేషన్ టీజర్ ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ టీజర్ ద్వారా బాహుబలి యూనివర్స్ కొనసాగనుందని చెప్పారు. ఈ యానిమేషన్ సీక్వెన్స్ దర్శకుడు ఇషాన్ శుక్లా రూపొందించినట్లు ఆయన వెల్లడించారు.